

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం, 17 మే 2025 | 8 పేజీలు

అంజన్న సన్నిధిలో కలెక్టరు చెరుకూరు శ్రీధర్

విశాలాంధ్ర-వేంపల్లి: జిల్లా కలెక్టరు చెరుకూరు శ్రీధర్ శుక్రవారం గండి వీరాంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన కలెక్టరుకు ఆలయ అర్చకులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయ విశిష్టత, చరిత్ర కలెక్టరుకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఎండోమెంట్స్ అధికారి జి.మల్లికార్జున ప్రసాద్, దేవస్థానము చైర్మన్ కావలి క్రిష్ణా తేజ, మాజీ చైర్మెన్ కల్లూరు వెంకట స్వామి, పాలక మండలి సభ్యులు, వేంపల్లి మండల తహశీల్దారు హ్రరినాథ్ రెడ్డి,

2 లో

రాయలసీమను రతనాల సీమగా మార్చడమే

ప్రభుత్వ లక్ష్యం

- త్వరలో హంద్రీ-నీవా పనులు పూర్తి చేస్తాం
- రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

విశాలాంధ్ర-మదనపల్లె: రాయలసీమను రతనాల సీమగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని అందుకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. శుక్రవారం తంబళ్ళపల్లి నియోజకవర్గం, కురబలకోట మండలం, దొమ్మన బావి వద్ద హంద్రీ - నీవా పనులను మంత్రి పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ భాష, నీటి

2 లో

'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' పటిష్టంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ శ్రీధర్

విశాలాంధ్ర-రాయచోటి: ప్రభుత్వం ఆదేశాల మేరకు మే మాసం థీమ్ ఉష్ణాన్ని నివారించే విధంగా 17న శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించాల్సిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాల నిర్వహణ, త్రాగునీరు, ఉపాధి హామీ, పల్లె పండుగ పనుల ప్రగతిపై జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాను చెత్త రహితంగా రూపొందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. ముఖ్యంగా ఈనెల 17న మూడవ శనివారం జిల్లాలో ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు ఉష్ణాన్ని నివారించే కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి పల్లె పండుగ కింద రెండు దశల్లో మం జూరు చేసిన 1360 సీసీ రోడ్డు పనులలో 94శాతం

2 లో

గస్తీ విధులు పటిష్టం చేయాలి

- జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు
- చిన్నమండెం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: రాత్రి వేళలో గస్తీ విధులు పటిష్టం చేసి నేర నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు పోలీస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం "చిన్నమండెం" పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ రిసెప్షన్ కేంద్రంలో రికార్డుల నిర్వహణ, ప్రజా సమస్యలు పరిష్కారాలను తదితర అంశాలను పరిశీలించి మహిళల సమస్యలకు ప్రాధాన్యత, ఇస్తూ పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ముఖ్యమైన కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి, వాటి దర్యాప్తు, పురోగతిపై ఆరా తీశారు. రౌడీ షీటర్లు, చెడు నడవడిక కలిగిన వ్యక్తులపై, పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. దొంగతనాలు, ఇతర నేరాలను అరికట్టేందుకు రాత్రి గస్తీ విధులను మరింత పటిష్టంగా నిర్వహించాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఎన్‌బిడబ్ల్యును త్వరగా అమలుపరచాలన్నారు. సమస్యాత్మక గ్రామాలపై దృష్టిసారించి గ్రామస్తులతో మమేకమై ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని, పలు అంశాలపై ఎస్పీ రాయచోటి రూరల్ సీఐ వరప్రసాద్, చిన్నమండెం ఎస్ఐ సుధాకర్‌కు పలు సూచనలు చేశారు.

కష్టపడిన వారికే

పదవులు..!

- పసుపు శ్రేణుల్లో.. నూతన ఉత్సాహం
- ద్వితీయ శ్రేణి నేతలకు పార్టీ పగ్గాలు ఇవ్వాలనే యోచనలో అధిష్టానం
- నూతన కమిటీలు ఏర్పాటుకు అధిష్టానం కసరత్తు
- జిల్లాలో నూతన కమిటీలకు శ్రీకారం
- మహానాడు పైనే ఆశలు

విశాలాంధ్ర-రాజంపేట: కష్టకాలంలో పసుపు జెండాను మోసిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కేటాయిస్తామని అధినేత చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేష్ ఇచ్చిన హామీని అమలు చేసేందుకు అడుగులు పడుతున్నాయి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోంది. ఇటువంటి నేపథ్యంలో పార్టీలో ఉన్నటువంటి చిన్నచిన్న అసమ్మతులను తొలగించి పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులను కేటాయించే దిశగా పాత కమిటీలు రద్దు చేస్తూ..అధిష్టానం నూతన కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుడుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం జమిలీ ఎన్నికల ఆలోచనలో ఉన్నందున ఎన్నికలు 2027లో జరిగితే మరొకసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రత్యేక ప్రణాళికలను టీడీపీ ప్రభుత్వం రూపొందించింది. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి ఒక ప్రత్యేక కార్యాచరణ చేపట్టి గ్రామస్థాయి నుంచి పదవులు ఇచ్చేందుకు తీర్మానించారు. కార్యకర్తలే పార్టీకి పునాదులుగా భావిస్తున్న అధిష్ఠానం పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుంచి, మండల స్థాయి నియోజకవర్గ స్థాయి రాష్ట్ర స్థాయి వరకు నూతనంగా కమిటీలు ఏర్పాటు చేయాలని, అందుకనుగుణంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాష్ట్ర అధిష్ఠానం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రస్తుతం టీడీపీలో ఉన్న ద్వితీయ స్థాయి నాయకులకు నాయకత్వ బాధ్యతలు అప్పగించనున్నారని సమాచారం. రాష్ట్ర రాజకీయాలను శాసించే రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఒక ప్రత్యేక కార్యాచరణ చేపట్టి గ్రామస్థాయి నుంచి పదవులు ఇచ్చేందుకు అధిష్టానం ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. కార్యకర్తలే పార్టీకి పునాదులుగా భావిస్తున్న టిడిపి పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుంచి, మండల స్థాయి నియోజకవర్గస్థాయి రాష్ట్రస్థాయి వరకు నూతనంగా కమిటీలు ఏర్పాటు చేయాలని అందుకని క్షుణ్ణంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాష్ట్ర అధిష్టానం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అల్లా శ్రీనివాసరావుకు

2 లో

ఆపరేషన్ సింధూర్ విజయంతో దేశప్రజలు గర్విస్తున్నారు

- ఎమ్మెల్యే షాజహాన్ బాషా
- మదనపల్లెలో ఘనంగా తిరంగా ర్యాలీ

2 లో

విశాలాంధ్ర-మదనపల్లె: ఆపరేషన్ సిందూర్ విజయంతో దేశ ప్రజలు గర్విస్తున్నారని, ఉగ్రవాదులు, పాకిస్తాన్ దేశంపైన మన దేశసైనికుల వీరత్వానికి సంఘీభావంగా శుక్రవారం మదనపల్లె పట్టణంలో ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. శాసనసభ్యులు షాజహాన్ బాషా టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నాయకుల నేతృత్వంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ప్రారంభమైన ర్యాలీ ప్రధాన తపాలా కేంద్రం, బెంగళూరు బస్టాండ్ మీదుగా చిత్తూరు బస్టాండ్ వరకు చేపట్టారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ పెహల్గమ్ ఉగ్రవాదుల దాడికి ప్రతిచర్యగా ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసి, ముఖ్యమైన ఉగ్రవాదులను అంతమొందించడం జరిగిందన్నారు. భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ద్వారా అద్భుతమైన విజయంతో ప్రపంచానికి మన సైనిక శక్తిని చాటిచెప్పామన్నారు. ఉగ్రవాదులను అంతమొందించడంలో వీరమరణం పొందిన జవాన్లకు దేశ ప్రజలు సలాం చేస్తున్నారన్నారు. వారి త్యాగం దేశ ప్రజల

రాయలసీమను రతనాల సీమగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం

పారుదల శాఖ అధికారులు, ఇంజనీర్లు, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు, పలువురు టిడిపి నాయకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం హంద్రీ – నీవా పనులను పరిశీలించి భూమి పూజ చేశారు. అనంతరం మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీటిపారుదల శాఖకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో నిర్మాణం చేసి ప్రజలకు సాగునీరు త్రాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పరిపాలన దక్షత కలిగిన ముఖ్యమంత్రి వీటన్నిటిని అధిగమించి హంద్రీ-నీవా కాలువను పూర్తిస్థాయిలో పారించి ప్రజలకు తాగునీరు సాగునీరు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే, నీటిపారుదల శాఖ ఇంజనీర్లతో కలిసి దొమ్మనబావి వద్ద ఉన్న హంద్రీ నీవా ప్రాజెక్టును పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నీటి నిల్వ ప్రాంతాలు, ట్యాంకు కింద ఉన్న భూములు తదితర విషయాలను అధికారులతో చర్చించారు. హంద్రీ-నీవా ద్వారా 3,850 క్యూసెక్కుల నీటి సరఫరాకు ప్రణాళిక రచించి 90శాతం పనులను ఆనాటి టిడిపి ప్రభుత్వం పూర్తి చేస్తే మిగిలిన 10 శాతం పనులను గత ప్రభుత్వం పూర్తి చేయకపోవడంతో కాలువల్లో చుక్క నీరు లేకుండా పోయిందన్నారు.

సమ్మర్ స్టోరేజ్ వద్ద ఇసుకను దోపిడీ చేశారని ఎక్కడపడితే అక్కడ ఇష్టారాజ్యంగా తవ్వేసి దోచుకున్నారన్నారు. అంతేకాకుండా ఇసుకను పూర్తిగా తోడెయ్యడంతో వర్షాధారం ద్వారా వచ్చే నీళ్ళు నిల్వ లేకుండా అడుగంటి పోవడం, లీకేజీ కావడం వంటివి జరుగుతాయన్నారు. భూగర్భ జలాల పెంపు సాగునీటి అవసరాల కోసం చెరువులను సంరక్షించాలని, రానున్న వర్షాకాలం కంటే ముందు చెరువుల్లో కూడికతీత పనులు చేపట్టాలని, వీటన్నిటిని అరికట్టి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు తాగునీరు, సాగు నీరు అందిస్తామన్నారు. ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో నిర్మాణం చేసి ప్రజలకు సాగునీరు తాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాయలసీమకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి చివరి ఆయకట్టు వరకు నీరు అందించి ప్రతి ఎకరాకు సాగునీరు, త్రాగు నీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన నాయకులు, ఇతర నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ ఎస్ఈ, ఈఈ, ఏఈలు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆపద్బాంధవుడు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు

- 2 లక్షల వరకు ఎటువంటి ష్యూరిటీ అవసరం లేదు
- బ్యాంకు రీజినల్ మేనేజర్ సుశాంత్ కుమార్ షారో

విశాలాంధ్ర–సుండుపల్లె: వీరబల్లి మండలం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు రైతులకు, బ్యాంకు ఖాతాదారులకు ఆపద్బాంధవు లాంటిదని రీజినల్ మేనేజర్ సుశాంత్ కుమార్ షారో తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో నూతన భవనంలో ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ను ఆయన ప్రారంభించారు. ఏర్పాటుచేసిన ఖాతాదారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రైతులకు క్రాప్ లోన్లు రెండు లక్షల వరకు ఎటువంటి సూరిటీ లేకుండా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గతంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకుగా ఉండేది. ప్రస్తుతం ఆ బ్యాంకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకుగా మార్పు చెందడం జరిగిందన్నారు. దీంతోపాటు మిగతా బ్రాంచ్ లు అయినా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, ఆంధ్ర సప్తగిరి బ్యాంకు ఈ బ్యాంకులు అన్నీ కలిసి ఒకటిగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకుగా ఏర్పడడం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే ఖాతాదారులు ఎక్కువగా ఉన్న బ్యాంక్ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ అని చెప్పారు. ఈ బ్యాంకు ప్రజలదే గాని మాది కాదన్నారు. ఈ బ్యాంకులో ఖాతాదారులు అందరూ ఒక కుటుంబం మాధురి ఉండాలని ఆ కుటుంబాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని చెప్పారు. అన్ని రకాల లోన్స్ ఈ బ్యాంకు ద్వారా పొందవచ్చునాని తెలిపారు. డిపాజిట్లకు వడ్డీ రేటు ఎక్కువగా ఇవ్వడం మా బ్యాంకు ఒకటేనని, మిగతా బ్యాంకులతో పోల్చుకుంటే గ్రామీణ బ్యాంకులో తీసుకున్న లోన్లకు వడ్డీ రేటు కూడా తక్కువేనని చెప్పారు. పొదుపు చేసుకున్న ఖాతాదారులకు బి మూడు శాతం వడ్డీ రేటు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ విధంగా రైతులకు, ఖాతాదారులకు, ఉద్యోగస్తులకు మా బ్యాంకు ఒక ఆపద్బాంధవుడిగా ఉంటుందని ఆయన పేరు కొనడం జరిగింది. ప్రస్తుతం క్రాప్ లోన్ లో విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేక సకాలంలో వడ్డీ రేటు చెల్లించి రెన్యువల్చేసుకోవాలని ఆయన కోరార 7/కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ మనోజ్, బ్యాంకు సిబ్బంది రైతులు ఖాతాదారులు పాల్గొన్నారు.

తట్టి ఓబుళరెడ్డి పార్థివ దేహానికి నివాళి

విశాలాంధ్ర–మదనపల్లె: మదనపల్లె టౌన్ రెడ్డీస్ కాలనీలో నివాసం వుండే మేస్త్రీ తట్టి ఓబుళరెడ్డి శుక్రవారం మృతి చెందారు. ఓబుళరెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ మదనపల్లె ప్రాంతాలలో సుదీర్ఘ కాలం భవన నిర్మాణ పనులలో మంచి ప్రావీణ్యంతో ఓబుళరెడ్డి ఎందరికో ఆదర్శం అన్నారు. ఎందరో ఓబుళరెడ్డి వద్ద భవన నిర్మాణ పనులలో తర్ఫీదు

పొంది జీవితంలో స్థిరపడ్డారని తెలిపారు. సీనియర్ మేస్త్రీగా ఓబుళరెడ్డి సేవలు చిరస్మరణీయం అన్నారు. ఆయన మృతి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు.

కష్టపడిన వారికే పదవులు.!

అన్ని జిల్లాల లోని ఇన్చార్జిలకు, మంత్రులకు, ఎమ్మెల్యే లకు అబ్జర్వర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ముఖ్యంగా అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలో పదవులు రాని ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు నామినేటెడ్ పదవులు రానివారు పార్టీ పదవుల కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే రాజంపేట నియోజకవర్గంలో కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన వారికి పదవుల రాలేదని విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు జిల్లాలోని ప్రతి ఒక్క కమిటీలను రద్దు చేసి నూతనంగా కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. పాత వారి స్థానంలో కొత్త వారికీ ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే, ఇంచార్జిలకు సూచించినట్లు సమాచారం. రాష్ట్ర వ్యాప్తంగా నామినేట్ పదవులు ఇవ్వని వారికి పార్టీ పదవి ఇవ్వాలనే ఆలోచనలో పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు

తెలుస్తోంది. ఈ మేరకు పార్టీలో పసుపు జెండా మోసిన వారికి పదవులు ఇచ్చేందుకు ఓ ప్రణాళిక బద్ధంగా నివేదికలను అధిష్టానానికి అందజేయనున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల కాలంలో కార్యకర్తలు కష్టపడి జెండా మోసిన వారికి ప్రాధాన్యత ఇచ్చి పదవులు ఇచ్చేందుకు శ్రీకారం చుట్టారు. వైసీపీ పాలనలో కేసులు నమోదు చేసుకుని, సొంత ఆస్తులు పోగొట్టుకున్న కార్యకర్తలకు అధిష్టానం పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది.

పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి పదవులు..

టిడిపి పార్టీ బలోపేతానికి పార్టీని నమ్ముకున్న కార్యకర్తకు రాష్ట్రస్థాయి నుంచి జిల్లా స్థాయి మండల స్థాయి గ్రామస్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేసేందుకు నూతనంగా ఆర్గనైజేషన్ స్ట్రక్చర్ను ఏర్పాటు చేశారు. ఇందులో రాష్ట్ర జిల్లా అసెంబ్లీ మండల డివిజన్ క్లస్టర్ యూనిట్ పంచాయతీ వార్డు బూతు కార్యకర్తలు కమిటీ లలో ఉంటారు. కమిటీల ఏర్పాటులో పారదర్శకంగా నియామకం జరగాలని సూచించారు. టిడిపి కార్యకర్తలకు ఇక మంచి రోజులు రానున్నాయని నామినేటెడ్ పదవులు దక్కని సీనియర్ కార్యకర్తలకు ద్వితీయ శ్రేణి నాయకులకు పార్టీ పదవులు లభించనున్నాయి.

'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' పటిష్టంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి

పూర్తి చేశారని, ఇంకను 151 యొక్క పనులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని నిర్దేశిత కాలపరిమితిలోగా వెంటనే పూర్తి చేయాలన్నారు. వైద్యారోగ్య శాఖ ద్వారా వయోవృద్ధులకు వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. అలాగే రక్తహీనత కలిగిన గర్భిణీలు, మహిళలు, పిల్లలకు ఐరన్ మాత్రలు సరఫరా చేయాలని, అంగన్వాడీ కేంద్రాలను పటిష్టంగా నిర్వహించాలని ఐసిడిఎస్ అధికారులకు సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

మూడు పద్ధతులు పాటిద్దాం - డెంగీని ఓడిద్దాం

- డిఎమ్ హెచ్ఓ డాక్టర్ ఉషశ్రీ

విశాలాంధ్ర–రాయచోటి: మూడు పద్ధతులు పాటిద్దాం–డెంగీని ఓడిద్దాం అని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఉషశ్రీ అన్నారు. జాతీయ డెంగి దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం రాయచోటిలోని ఏరియా ఆస్పత్రి నుండి భారీ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుచు ఈ సంవత్సరము జాతీయ డెంగీ దినోత్సవం తీమ్ మూడు పద్ధతులు (పరిశీలించండి, శుభ్రపరచండి, మూతలు పెట్టండి) పాటిద్దాం–డెంగీ ని ఓడిద్దాం అని ప్రభుత్వం పిలుపు నిచ్చిందన్నారు. అనంతరం నినాదలు చేస్తూ ఏరియా ఆస్పత్రి నుండి నేతాజీ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ డేవిడ్ సుకుమార్, ఆర్ఎమ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ మహేశ్వర్ రాజు, సిహెచ్ఓ నారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్స్ బలరామ రాజు, ఆరోగ్య కేంద్ర ఏఎన్ఎమ్ లు, ఆశాకార్యకర్తలు, ఏరియా ఆస్పత్రి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె

విశాలాంధ్ర–రాయచోటి: తమ న్యా యమైన సమస్యలు పరిష్కారమ య్యేంత వరకూ నిరవధిక సమ్మె కొనసాగిస్తామని కమ్యూనిటీ హెల్తాఫీసర్లు స్పష్టం చేశారు. 19 రోజులుగా నిరసన తెలుపుతున్నా అటు ప్రభుత్వంగాని, ఇటు ప్రభుత్వ అధికారులుగాని కనీసం పట్టించుకోకపోవడం అత్యంత దారుణమని విమర్శించారు. సామాన్య, మధ్యతరగతి ప్రజానీకానికి వైద్య సేవలు అందించి వారి ఆరోగ్యానికి బాసటగా నిలుస్తున్న తమపై ప్రభుత్వం కక్ష సాధింపుగా వ్యవహరించడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. జిల్లా నాయకులు మాట్లాడుతూ మా న్యాయమైన డిమాండ్ ఉద్యోగ క్రమబద్దీకరణ, వేతనం పెంపు, ఈ.పీ. ఫ్ పునరిధికరణ, పని ఆధారిత ప్రోత్సాహకాలు , పెండింగ్ బకాయిల అన్ని విడుదల చేయాలి అని తెలిపారు. అన్నమయ్య కలెక్టరేట్ వద్ద తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కమ్యూనిటీ హెల్తాఫీసర్లు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 19వ రోజుకు చేరింది. జిల్లా నలుమూలల నుంచి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లు పల్గున్నారు. ఈ సమ్మెలో జిల్లా ఏపీఎంసీఏ నాయకులు అయినటు వంటి సాల్మోహన్, అహ్మద్ భాషా, శివకుమార్, ప్రవీణ పాల్గొన్నారు.

ఆపరేషన్ సింధూర్ విజయంతో దేశప్రజలు గర్విస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

గుండెల్లో చిరస్థాయిగా మిగిలిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ ఛైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, టిడిపి నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారి, ఆర్.జె.వెంకటేష్, యర్రబల్లి వెంకటరమణా రెడ్డి, హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్, ఎస్.ఎం రఫీ, షంషీర్, రఘుపతి నాయుడు, తమ్మిశెట్టి రామకృష్ణ, డ్యాన్స్ రెడ్డెప్ప, జీవి నాయుడు, బీజేపీ నాయకులు బండి ఆనంద్, ఎల్లంపల్లి

ప్రశాంత్, రూరల్ మండల అధ్యక్షుడు తరిగొండ వెంకటరమణారెడ్డి, జనసేన నాయకురాలు శ్రీరామ రామాంజనేయులు, దారం అనిత, అధిక సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

అంజన్న సన్నిధిలో కలెక్టరు చెరుకూరు శ్రీధర్

మొదటి పేజీ తరువాయి

చక్రాయపేట, వేంపల్లి జెడ్పీటీసీ సభ్యులు శివ ప్రసాద్ రెడ్డి, రవికుమార్ రెడ్డి, తుంగభద్ర సమాంతర కాల్వ కమిటీ చైర్మెన్ మారెడ్డి జోగిరెడ్డి, చక్రాయపేట ఎంపీటీసీ మాధవి బాలకృష్ణ, మారెళ్ళ మడక గ్రామ సర్పంచ్ నరసింహులు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్, తొండూరు టిడిపి మండల కన్వీనరు శివమోహన్ రెడ్డి,,మారెళ్ళ మడక ఎంపీటీసీ .శాంతమ్మ దేవస్థానము ప్రధాన అర్చక కేసరి, ఉప ప్రధాన అర్చక రాజు రమేష్,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నరన్నారు.

నాణ్యతమైన విద్యను అందించడమే రీజెన్సీ నలంద లక్ష్యం

విశాలాంధ్ర-రాజంపేట: గ్రామీణ, పట్టణ ప్రజలకు నాణ్యతమైన కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే రీజెన్సీ నలంద లక్ష్యమని డాక్టర్ బార్ల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం రీజెన్సీ నలంద పాఠశాలలో విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జీవన్ నాయుడు ఆధ్వర్యంలో ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ కలిగి ఉండాలని తెలియజేశారు. రీజెన్సీ నలంద పాఠశాలలో అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. విద్యార్థిని , విద్యార్థులకు చిన్న వయస్సులోనే ఐఐటి, జేఈఈ, ఐఏఎస్ వంటి శిక్షణ ఎంతో అవసరం ఉన్నారు. అందుకు తగిన వసతులు అన్నీ రెజెన్సి నలంద సంస్థలలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కావున దేశం నలుమూలల నుండి విద్యార్థులు ఈ సంస్థలలో విద్యను అభ్యసించడానికి ముందుకు వస్తున్నారని ప్రశంసహించారు.కంప్యూటరు పరిజ్ఞానంతో నడిచే స్మార్ట్ బోర్డు వంటి అధునాతన పరికరాలను, నిధులను ఏర్పాటు చేసి, విదేశాలలో చదువుకు ధీటుగా ఇక్కడ స్థానిక విద్యాలయంలో చేయడానికి అన్నీ హంగులు ఏర్పాటు చేశామని అన్నారు.ఆద్యాపకులకు అధునాతన సాంకేతిక నైపుణ్యం నేర్పించాలనీ డిజిటల్ లైబ్రరీలు, ఐఐటి వంటి సంస్థల ద్వారా లభ్యం అవుతున్న వీడియో పాఠశాలను అధనంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పిల్లలకు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సీఈఓ గుడారు విజయ్ చందు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రక్తహీనత బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలి

విశాలాంధ్ర-రామాపురం: కౌమరదశలో పిల్లలు రక్తహీనత బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్లు హుస్సేనమ్మ పద్మజ రాణి పేర్కొన్నారు. మండలంలోని రామాపురం సెక్టార్ పరిధిలోని నల్లగుట్టపల్లి పంచాయతీ కర్ణపు వాండ్లపల్లిలో గువ్వల చెరువు సెక్టార్ కసి రెడ్డి గారి పల్లి పంచాయతీ కొత్త రోడ్డు నారాయణపురం శుక్రవారం సిరియస్ అంగన్వాడి కేంద్రంలో సమ్మర్ కోచింగ్ లో భాగంగాకిషోర్ బాలికల వికాసంలో కౌమార దశలో రక్తహీనత తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై 11 నుండి18 సంవత్సరాల కిషోర్ బాలికలకు రక్తహీనత వల్ల జరుగు అనర్థాలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సూపర్వైజర్లు మాట్లాడుతూ రక్తహీనత ఏర్పడానికి కిషోర్ బాలికల్లో నెలవారి రుతుస్రావం సమయంలో రక్తం వెళ్లిపోవడం వల్ల కడుపులో నులి పురుగులు వల నులిపురుగుల నివారణకు ఆరు నెలలకుఒక పర్యాయము ఆన్ బెండజోల్ టాబ్లెట్లు వేసుకోవాలన్నారు వారానికి ఐరన్ టాబ్లెట్స్ తీసుకోవాలన్నారురోజువారి ఆహారంలో ఆకుకూరలు పాలు గుడ్డు పప్పు దినుసులు చిరుధాన్యాలు ఉండేలా సమపాలలో ఉండేలా ఆహారం తీసుకోవాలి అన్నారు వ్యక్తిగత పరిశుభ్రత తీసుకోవాలన్నారు కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కళ్యాణి సచివాలయం మహిళ పోలీస్లు ఆరోగ్య సిబ్బంది కిషోర్ బాలికలు తల్లులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని 14సచివాలయం వారిగా సచివాలయ సిబ్బంది సమయపాలనను పాటించి ప్రభుత్వ సర్వేలను వేగవంతంగా చేయాలని సచివాల సిబ్బందికి పలు సూచనలను ఇన్చార్జి ఎంపీడీవో వీర కిషోర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సోమిరెడ్డి పల్లె సచివాలయం-3ని తనిఖీ చేశారు. అనంతరం వారి సిబ్బంది హాజరు రికార్డులను పరిశీలన చేశారు. అనంతరం సచివాలయ ఆఫీస్ సిబ్బందితో సూచనలు సలహాలను ప్రభుత్వ నిబంధనలను పాటించాలని సమయపాలనను ప్రతి సచివాలయం ఉద్యోగి తప్పనిసరి పాటించాలన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సర్వేలను వేగవంతంగా చేయాలని సచివాలయం సిబ్బంది అందుబాటులో ఉంటూ విద్యార్థులకు క్యాస్ట్ ఇన్కం సర్టిఫికెట్లు జారీ చేయాలన్నారు. కొత్తగా రేషన్ కార్డులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వారికి అందే విధంగా చూడాలన్నారు. ఎంపీడీవో ఆఫీస్ ఏవో మల్లికార్జున, వారి సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రలను పాటించండి డెంగ్యూ వ్యాధికి చెక్ పెట్టండి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలం పరిధిలో ఉన్న పలుగురాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ డెంగ్యూ దినోత్సవంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని వైద్యాధికారి ఝాన్సీ చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంట్లో నీటి నిలువ పాత డబ్బాలు టైర్లు వంటి ప్రాంతాలలో ఎక్కువ దోమలు ఉంటాయన్నారు. దోమ కాటు వల్ల ప్రజలు అనారోగ్య పాలవకుండా డెంగ్యూ వ్యాధి నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు పేర్కొన్నారు. శుక్రవారం ఇల్లు శుభ్రం చేసుకున్నప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురికి నీరు లేకుండా నిలువున్న నీటిలో కిరోసిన్ కానీ డీజిల్ నీటిలో వేస్తే దోమలు చనిపోయే అవకాశాలు ఉంటాయన్నారు. రాత్రి సమయంలో దోమతెరలు తప్పనిసరిగా వాడాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ అపరిశుభ్రంగా ఉంటాయని ఆ ప్రాంత ప్రజలు కూడా అనారోగ్యాలకు గురవుతున్నారని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చొరవ చూపిస్తుందని వైద్య అధికారులు గ్రామీణ ప్రాంతాలలో పర్యటించి ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారన్నారు. అనంతరం కలిసి ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ వెంకటేశ్వర్లు, సుబ్బమ్మ, ఎంపిహెచ్ఎం వెంకటరెడ్డి, క్రిస్టఫర్, ల్యాబ్ టెక్నికల్ ఫార్మసిస్ట్, ఏఎన్ఎంలు, ఏఎస్హెచ్ఎం, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

మిట్స్‌లో ఇంటెలిజెంట్ సిస్టమ్స్‌పై రెండవ అంతర్జాతీయ సమావేశం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలోని, మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్)లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విభాగం వారు కంప్యూటింగ్, ఇంటెలిజెంట్ సిస్టమ్స్‌పై రెండవ అంతర్జాతీయ సమావేశం ను నిర్వహించి నారు. ప్రపంచ పరిశోధకులు, విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, విద్యార్థులు కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, ఇంటెలిజెంట్ సిస్టమ్స్‌లో సహకరించడానికి, ఆవిష్కరణలను పంచుకోవడానికి ఈ సమావేశంను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని బెంగళూరులోని ఎల్టిఐ మైండ్ట్రీలో సీనియర్ టెక్నికల్ స్పెషలిస్ట్‌గా పనిచేస్తున్న బావాజీ దొరగింటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడంలో ఏఐ యొక్క పరివర్తన పాత్రను ఆయన వివరించారు. వైఫల్యాలను విజయానికి మెట్లుగా చూస్తూ, స్థిర మైన మనస్తత్వాన్ని అలవర్చుకోవాలని ఆయన పాల్గొనేవారిని ప్రోత్సహించారు. నేటి వేగంగా అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ల్యాండ్‌స్కేప్‌లో పోటీతత్వంతో ఉండటానికి తాజా సాంకేతిక ధోరణులతో తాజాగా ఉండాలని కూడా ఆయన విద్యార్థులను కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇకపై కేవలం భవిష్యత్ భావన కాదు - ఇది పరిశ్రమలు, ఆర్థిక వ్యవస్థలు, సమాజాలను పునర్నిర్మించే ఆవిష్కరణల తరంగం వెనుక ఉన్న చోదక శక్తి అని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పరిశోధన ప్రపంచవ్యాప్తంగా వేగవంతం అవుతున్నం దున, మనం జీవించే, పనిచేసే విధానాన్ని నేర్చుకోవడం, స్వీకరించడం, మార్చగల సామర్థ్యం గల మేధో వ్యవస్థలను అభివృద్ధి చేయడంలో సంస్థలు, పరిశోధకులు ముందంజలో ఉన్నారని అన్నారు. ఏ.ఐ పరిశోధన యంత్ర అభ్యాసం, సహజ భాషా ప్రాసెసింగ్, కంప్యూటర్ దృష్టి, రోబోటిక్స్ మరియు లోతైన అభ్యాసంతో సహా బహుళ డొమైన్‌లలో విస్తరించి ఉంది అని, ఈ సాంకేతికతలు ఆరోగ్య సంరక్షణ విశ్లేషణలు, స్వయంప్రతిపత్త వాహనాలు, వాతావరణ నమూనా, వ్యక్తిగతీకరించిన విద్య, ఆర్థిక అంచనా, మరిన్నింటిలో పురోగతులను సాధ్యం చేస్తున్నాయి అని అన్నారు. డేటా ఆధారిత ఖచ్చితత్వంతో పరిశోధకులు ఉన్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా, మానవ-యంత్ర సహకారం ద్వారా సాధ్యమయ్యే వాటిని పునర్నిర్వచిస్తున్నారు అని అన్నారు. దేశ నలుమూలల నుంచి ఎంతో మంది పరిశోధనలు చేసారని, వారి పరిశోధనలు ఇక్కడ ప్రదర్శించడం వారి ఐడియా లు పంచుకోవడం జరిగిందని వైస్ ప్రిన్సిపాల్ రామనాథన్ అన్నారు. డాక్టర్ సుమయా సనోబర్, డాక్టర్ రామనాథన్ వైస్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ గౌతమ్ చక్రవర్తి, విభాగాధిపతి డాక్టర్ చొక్కనాదన్ , కన్వీనర్ డాక్టర్ కె. హేమలత తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక దారి ఏర్పాటుకు కృషి చేసిన తెదేపా నేత

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: సోమిరెడ్డిపల్లె సచివాలయం-2 పరిధిలో శ్మశానం వాటికకు దారి లేక ఆ గ్రామస్తులు ఏ కొద్దిపాటి వర్షం వచ్చినా దారి లేకపోవడం అవస్థలు పడుతుండడంతో అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యల్లటూరి సాంబ శివరెడ్డి ఆధ్వర్యంలో స్మశానవాటికకు దారిని యంత్రాలతో ఏర్పాటు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్నేళ్లగా ఈ స్మశాన వాటికకు దారీ లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతూ కొద్దిపాటివర్షం వచ్చిన శవాలను నీటిలోనే తీసుకెళ్లేవారన్నారు. తను గ్రామ వాసిగా ప్రజల అవస్థలు చూసి రోడ్డు నిర్మాణం కోసం ప్రస్తుతం కంపచెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఈ విషయంపై మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్‌తో చర్చించి చూస్తామని ఆయన తెలిపారు. గతంలో కూడా ఆయన నియోజకవర్గంలోనే అన్ని మండలాలలో అన్ని గ్రామ పరిధిలో స్మశాన వాటిక దారి ఏర్పాట్లు చేస్తామని చెప్పడం జరిగిందని మన మండలంలో కచ్చితంగా స్మశావాటికలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తన కృషి చేస్తారన్నారు. అదేవిధంగా బ్రహ్మంగారిమఠంలో అన్ని విధాల అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నారని ఆయన సొంత మండలంలో అభివృద్ధికి కృషి చేస్తున్నాడని నియోజకవర్గంలోనే బ్రహ్మంగారిమఠం మండలానికి మోడల్ స్కూల్‌ను తేవడం ఆయన కృషిచేశారన్నారు. రాబోయే 2029 అన్ని గ్రామాల్లో అభివృద్ధి చేసి ఎన్నికలకు వస్తారని ఆయన తెలిపారు.

బద్వేల్‌లో జరుగు సిపిఐ 25వ మహాసభలు జయప్రదం చేయాలి

- సిపిఐ ఆధ్వర్యంలో అమరవీరులకు ఘన నివాళి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: పోరుమా మిళ్ల సీపీఐ మండలం విస్తృత స్థాయి సమావే శం రవికుమార్ అధ్యక్షతన సమావేశం జరిగి నది. ముందుగా అమరవీరుల జవాన్లకు నివా ళులర్పించి విప్లవ జోహార్లు తెలియజేసి అనం తరం సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడు తూ బద్వేల్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కో సం, దళిత బడుగు బలహీన వర్గాల కోసం, ప్రాజెక్టు నిర్మాణం కోసం, విద్యార్థి ,యువజనలు అను నిత్యం పోరాటం చేస్తున్న పార్టీ సిపిఐ అని, మహాసభలకు మేధావులు, కవులు, కళాకారులు, భజన బృందాలతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించి ఎర్రజెండా పార్టీకి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, కార్యవర్గ సభ్యులు కేశవ, ఫిరోజ్, పివి రమణ, చెన్నయ్య, కలసపాడు మండల కార్యదర్శి సునీల్, ఏఐటీయూసీ మండల నాయకులు సఫా, వీరయ్య, మహమ్మద్ రఫీ, విశ్వాసం, షాహిద్, జ్యోతి, గురమ్మ, శ్రీనివాసులు, ఆటో నాయకులు చంద్ర, శాఖ కార్యదర్శి బెల్లంబాషా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

హార్టికల్చర్‌పై గ్రామసభ

విశాలాంధ్ర-యర్రగుంట్ల: మండల పరిధిలోని తుమ్మలపల్లె గ్రామంలో శుక్రవారం హార్టికల్చర్‌పై గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటరమణయ్య మాట్లాడారు. అంతకుముందు ఆయన ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు.

నేడు కమలాపురంలో మినీ మహానాడు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: కమలాపురంలో మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెదేపా మండల కన్వీనర్ ఎస్.రాఘవరెడ్డి తెలిపారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి ఆదేశాల మేరకు మినీ మహానాడు కార్యక్రమాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక క్రాస్ రోడ్డు నుండి తెదేపా కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు. కార్యక్రమంలో పుత్తా కుటుంబ అభిమానులు, కూటమి శ్రేణులు, నందమూరి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

భూ నిర్వాసితులకు న్యాయం చేయండి

విశాలాంధ్ర-యర్రగుంట్ల: రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం 6వ యూనిట్ నిర్మాణానికి భూములు అప్పగించిన రైతుల కుటుంబాలకు న్యాయం చేయాలని పరిశ్రమ నూతన సీఈగా బాధ్యతలు చేపట్టిన వాసుదేవరావుకు భూ నిర్వాసితులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకొని బొకేలు అందజేశారు. యూనిట్ ఏర్పాటు సమయంలో భూములు అప్పగించి జీవనాధారం కోల్పోయామని రైతులు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం జరిగేలా పరిశ్రమలో ఉపాధి కల్పించాలని వినతి చేశారు. సున్నపురాళ్లపల్లె గ్రామసర్పంచ్ మణినాధరెడ్డితో పాటు రామమోహన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డిని కలిసిన డిసిసిబి చైర్మన్

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలో శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని ఆయన స్వగృహం నందు శుక్రవారం కడప జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ గా ఇటీవల నియమితులైన బి సూర్యనారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని చైర్మన్ సత్కరించారు. త్వరలో కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించబోతున్న సూర్యనారాయణరెడ్డిని సత్కరించిన శాసనమండలి సభ్యులు రామగోపాల్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

దివ్యాంగులకు అంత్యోదయ కార్డులు ఇవ్వాలి

విశాలాంధ్ర-పులివెందుల: దివ్యాంగులకు వివాహంతో సంబంధం లేకుండా ప్రత్యేకం గా వారికి పౌర సరఫరాల శాఖ 35 కిలోల రేషన్ కార్డులు మంజూర్ చేయాలని వైఎస్ ఆర్సిపి పులివెందుల నియోజకవర్గ అధ్యక్షు లు చాగలేటి భాస్కర్ కోరారు. వయసుతో సంబంధం లేకుండా ఒంటరి దివ్యాంగులు కూడా అంత్యోదయ సింగల్ రేషన్ కార్డ్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్న నేపథ్యంలో దివ్యాంగులకు ఈ రకమైన అవకాశం ప్రత్యేకంగా కంప్యూటర్లో కల్పించాలన్నారు ఈ విషయంపై ప్రభుత్వం ఆలోచన చేసి వెంటనే ప్రత్యేక ఆదేశాలు చేయాలని ఆయన కోరారు.

డెంగీపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-వేంపల్లి: డెంగీ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు తాళ్లపల్లి పిహెచ్సి వైద్యురాలు డా.లక్ష్మీప్రియా వెల్లడించారు. శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు డెంగ్యూ వ్యాధి నివారణకు ర్యాలీ నిర్వహించారు. డెంగ్యూ ని ఓడించండి, పరిశీలించండి, శుభ్రం చేయండి.. మూతలు పెట్టండి అనే అంశాలపై ఆరోగ్య సిబ్బంది నినాదాలు చేశారు. అనంతరం డా.లక్ష్మీప్రియా మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి రాకుండా, దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ దోమ తెరలు వాడాలన్నారు. రానున్న వర్షకాల నెపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. ఇంటి ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, డ్రైడే పాటించాలని కోరారు. నీటి కుంటల్లో గాంబుజియా చేపలు వేయించుకోవాలని, ఆకస్మిక జ్వరం విపరీతమైన కందరాలు, కీళ్ళు, కళ్ల నొప్పులు, వాంతులు డెంగ్యూ వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్షలు చేయించుకోవాలన్నారు. పరిసరాల పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యూకేటర్ షఫీఉన్నిషా, సిహెచ్ఓ వెంకటరత్నం, సూపర్వైజర్లు ఫక్రుద్దీన్, వెంకటలక్ష్మి, అరుణాదేవి, అంకయ్య, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

కుట్టు.. అతివ ప్రగతికి మెట్టు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: మహిళలు ఆర్థిక వృద్ధి సాధించేలా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వీరిని వెన్నుతట్టి ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా కుట్టు శిక్షణ ఏర్పాటు చేసివారు ఆర్థికంగా నిలదొక్కుకొనేలా చర్యలు చేపట్టింది. నిర్దేశించిన లక్ష్యానికి మించి మహిళలు ముందుకు రావడంతో బృందాల వారీగా ఎంపిక చేసి వీరికి అవసరమైన శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు. ఆయా శిక్షణా కేంద్రాలను ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. కడప జిల్లాలో 25 శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయనుండగా ఒక్క జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోనే 5శిక్షణా కేంద్రాలు ప్రారంభమయ్యాయి. నియోజకవర్గ కేంద్రమైన జమ్మలమడుగు పురపాలికలో 2, ఎర్రగుంట్ల పురపాలికలో 2, మండల కేంద్రమైన కొండాపురంలో 1 చొప్పున ఈ కేంద్రాలను ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, తెదేపా నియోజక వర్గ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ప్రారంభించారు. శిక్షణా కేంద్రాల్లో తొలుత నిర్దేశించిన లక్ష్యాలను మించి మహిళలు ముందుకు రావడం, ప్రజాప్రతినిధుల అభ్యర్థనతో మరింత మందికి శిక్షణ పెంచారు. ఎర్రగుంట్లలోని రెండు కేంద్రాల్లో మొదటి విడతగా 280 మందికి శిక్షణ ఇస్తున్నారు. ఒక్కో కేంద్రంలో ఉదయం 70మంది సాయంత్రం 70 మంది విడతల వారీగా శిక్షణకు అవకాశం కల్పించారు. శిక్షకులకు ప్రభుత్వం నెలకు రూ.12వేలు చెల్లిస్తుండగా దేవగుడి శంకర్‌రెడ్డి, సుబ్బరామిరెడ్డి ట్రస్టు ద్వారా మరో రూ.3వేలు చొప్పున అందజేస్తామని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి ప్రకటించి ఉన్నారు. అలాగే శిక్షణ సమయంలో మజ్జిగ, అల్పాహారం సరఫరా చేయనున్నట్లు ఆయన చెప్పిన విషయం విదితమే. శిక్షణ కేంద్రాలను మున్సిపల్ కమీషనర్ శేషఫణి పర్యవేక్షిస్తూ తగు సూచనలు, సలహాలు ఇస్తుండం గమనార్హం. ఈ సందర్భంగా శేషఫణి మాట్లాడుతూ 75శాతం హాజరు ఉన్న మహిళలకు కుట్టు మిషన్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అలాగే యోగ్యతాపత్రాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వపరమైన రుణాలు అందించేందుకు అవకాశాలు వీరికి పెరుగుతాయని శేషఫణి వివరించారు.

ఎర్రగుంట్లలో డెంగీ దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల: స్థానిక పురపాలిక పరిధిలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం డెంగ్యు దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి లక్ష్మయ్య డెంగ్యూ దోమల ద్వారా వ్యాప్తి చెందుతుందని వివరించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ సూపర్‌వైజర్ ఓబులేసు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ జ్యోత్స్న, ఎంపీహెచ్ఓ రవిశంకర్‌రాజు, సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఎల్లమాంబ జాతర

విశాలాంధ్ర-చెన్నూరు: స్థానిక కెఓఆర్ కాలనీలో వెలసిన ఎల్లమాంబ అమ్మవారు జాతర మహోత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలలో భాగంగా ఎల్లమాంబ సోదరుడైన పోతులూరి అయ్య స్వామి ఉత్సవ విగ్రహాన్ని శుక్రవారం చెన్నూరు గ్రామ పురవీధులలో డప్పు వాయిద్యాల నడుమ ఊరేగించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇళ్ల వద్ద నుండి బియ్యం బేడలు, పసుపు కుంకుమ సేకరించడం జరుగుతుంది. రెండు రోజులపాటు ఊరేగింపు అనంతరం ఆది వారం మధ్యాహ్నం స్థానిక బ్రాహ్మణ వీధిలో వెలసిన ఆంజనేయ స్వామి గుడి వద్ద నుండి డప్పుల మధ్య యువకుల కర్ర సాములు, వివిధ రకాల విన్యాసాల నడుమ పోతులూరి అయ్య స్వామి గ్రామోత్సవం ఎల్లమాంబ ఆలయం వద్దకు చేరుకుంటుంది. ఈ గ్రామంలో మండల వ్యాప్తంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. ఆదివారం వేకువజాము నుండే ఎల్లమాంబ అమ్మ వారుకు భక్తులు జంతుబలులు ఇచ్చి తమ మొక్కులు తీర్చుకుంటారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

బ్రాహ్మణులకు రాజకీయ అవకాశం కల్పించండి

విశాలాంధ్ర-పులివెందుల: రాజకీయంగా బ్రాహ్మణులు ఎదగడానికి ప్రస్తుత రాజకీయాలలో పార్టీ అండ చాలా అవసరమని అందు వల్ల బ్రాహ్మణులకు తెలుదేశం పార్టీ అవకాశం ఇచ్చి వారికి రాజకీయ జీవితం ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు కార్యదర్శి నారా లోకేష్‌ను కోరుతున్నట్లు బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు సూగూరు రఘునాథరావు. పీవీయెస్ వి ప్రసాదరావులు కోరారు. వారు మాట్లాడుతూ గత ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా బ్రాహ్మణులు మెజారిటీ సంఖ్య లో తెలుగు దేశం పార్టీ కి మద్దతుగా నిలిచారని వోటింగ్ లో ఎక్కువ శాతం తెలుగుదేశం కు అనుకూలం గా ఓటు వేశారని తెలిపారు. చాలామంది బ్రాహ్మణులు 1983 నుండి పార్టీలో వుంటూ మద్దతుగా వున్నారని తెలిపారు. మే నెల ఆఖరునాటికీ పార్టీ పదవులు నామి నేటెడ్ పదవులు భర్తీ చేస్తామని ప్రకటించి నందున ఈ విడతలో బ్రాహ్మణులకు అవకాశం కల్పిం చాలని కోరారు. అటు పార్టీ లో మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు లో అవకాశం ఇవ్వాలని కోరారు. రాజకీయాల పట్ల బ్రాహ్మణులకు ఆసక్తి ఉన్నా ఆర్థిక స్థితి లేకఎంతో మంది ముందుకు రాలేక పోతు న్నారని. అటువంటి వారికీ పార్టీకి విధేయత. వున్నవారికి అవకాశాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు కడప పర్యటన లో ఈ మేరకు వినతి పత్రం ఇచ్చా మని వారు పేర్కొన్నారు.

రాజంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

- కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి
- ఇంజనీరింగ్ అధికారులు పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన కౌన్సిలర్లు
- బాయ్ కాట్ చేసిన టిడిపి కౌన్సిలర్లు
- ప్రెస్ క్లబ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి: అధ్యక్షులు భాస్కర్

విశాలాంధ్ర-రాజంపేట: రాజకీయ పార్టీలకు అతీతంగా రాజంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాజంపేట మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశాన్ని చైర్ పర్సన్ పోలా శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షత నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీ, ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా రాజంపేట మున్సిపాలిటీ శానిటేషన్ నిర్వహణ కోసం ఎంపీ నిధుల నుండి రూ.20లక్షల రూపాయల విత రణ చేసిన రెండు ట్రాక్టర్లకు ఎంపీ, ఎమ్మెల్యే, చైర్మన్ కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జండా ఊపి ట్రాక్టర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అన్నివేళలా అందజేస్తానని తెలియజేశారు. మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైందని అధికారులు సమన్వయ కృషితో స్వచ్ఛ రాజంపేటగా తీర్చిదిద్దాలని తెలియజేశారు. నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ప్రధానంగా రోడ్లపై చెత్త వెయ్యకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో పలువురు వైసిపి కౌన్సిలర్లు ఇంజనీరింగ్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి రికార్డులను నమోదు చేయలేదని అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా అధికారులు కౌన్సిలర్లకు సరైన సమాధానం ఇవ్వడం లేదని కౌన్సిల్ సమావేశంలో తెలియజేశారు. దీనిపై వెంటనే మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి స్పందించి అధికారులు పనితీరు మార్చుకోవాలని సూచించారు. రానున్న సమావేశంలో ఇటువంటి సమస్యలు పునరావృతం కాకూడదని తెలియజేశారు. అంతేకాకుండా వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి కౌన్సిల్ సమావేశంలో తెలియజేశారు. వీటిలో కొన్ని పనులకు సంబంధించి తప్పనిసరిగా టెండర్ వేయాలని కమిషనర్ శ్రీనివాసులు ను ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ అధికారులు తప్పనిసరిగా నిత్యం వార్డులో పర్యటించి ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో పేరుకుపోయిన బకాయిలను తక్షణమే వసూలు చేయాలన్నారు. ఎక్కడ కూడా పారిశుధ్యం సమస్యలు లేకుండా చేయాలన్నారు.

కౌన్సిల్ సమావేశాన్ని బాయ్ కాట్ చేసిన టిడిపి కౌన్సిలర్లు..

మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశానికి టిడిపి కౌన్సిలర్లు బాయ్ కట్ చేశారు. కౌన్సిల్ సమావేశానికి రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి హాజరు కావడంతో సమావేశం మొదట్లోనే బాయ్ కాట్ చేశారు. అనంతరం మిగిలిన సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. సుమారు 32 అంశాలతో కౌన్సిల్ సమావేశాన్ని ప్రారంభించి సిమెంట్ రోడ్లు, త్రాగునీటికి, మార్కెట్ బకాయిలపై, వీటితో పాటు మరికొన్ని అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు చేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మర్రి రవికుమార్, షేక్ సుమియా, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, మేనేజర్ సూర్య కుమార్, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు. సమావేశం మూసే అంతవరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

రాజంపేట ప్రెస్‌క్లబ్‌కు నిధులు మంజూరు చేయాలని వినతి..

మున్సిపాలిటీ పరిధిలో ఐసిడిఎస్ కార్యాలయం పక్కన ఉన్నటువంటి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ అధ్యక్షులు భాస్కర్ రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ రెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథరెడ్డిని కోరారు. దీనిపై ఎంపీ, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి అయ్యే ఖర్చును వివరాలతో కూడిన సమాచారాన్ని అందజేస్తే తప్పనిసరిగా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఓబులేసు, శ్రీహరి, నాగేంద్ర ప్రసాద్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాలలో మినీ మహానాడు

- రాయలసీమ అభివృద్ధిపై చర్చలు
- 29న బహిరంగ సభ
- టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: మహానాడు ముందు నిర్వహించే మినీ మహానాడు ఈ నెల 19,20,21వ తేదీలలో 10 నియోజక వర్గాల్లో ఉంటాయని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ద్వారకా నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 43సంవత్సరాల తర్వాత కడపలో మహానాడు పండుగ నిర్వహించుకుంటున్నామని తెలిపారు. 27, 28, 29న కడపలో మహానాడు ఉంటుందని పేర్కొన్నారు. 29న బహిరంగ సభ ఉంటుందని చెప్పారు. ఉమ్మడి జిల్లాకు దగ్గరగా ఉన్న నెల్లూరు, జిల్లాకు ఒంగోలు కలుపుకుని అధిక సంఖ్యలో ప్రజలు బహిరంగ సభలో పాల్గొనేలా నాయకులు కృషి చేయాలని తెలిపారు. మినీ మహానాడులో జన సమీకరణపై చర్చిస్తావని పేర్కొన్నారు. 27, 28న ప్రతినిధుల సమావేశం ఉంటుందని, 22 వేల మంది ప్రతినిధులు హాజరు కావచ్చని తెలిపారు. ఈనెల 18న బహిరంగ సభ ప్రాంతంలో సాయంత్రం 4 గంటలకు సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వసతి సౌకర్యాల కోసం ఫంక్షన్ హాల్స్, పాఠశాలలు, కళాశాలలు, కళ్యాణ మండపాలు, లాడ్జిలు తీసుకున్నామని పేర్కొన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పార్కింగ్ స్థలాలు ఎంపిక చేశామన్నారు. మహానాడు గతం కన్నా భిన్నంగా చరిత్రలో నిలిచిపోయేలా కడపలో నిర్వహిస్తామని చెప్పారు. 6 కమిటీలను వేశామని, వారు పనులు చేస్తున్నారని పేర్కొన్నారు. మహానాడు లేఅవుట్ ఇప్పటికే పూర్తయిందని తెలిపారు. మహానాడు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మేయర్ పదవి 14 రోజుల తర్వాత అయినా పోవడం ఖాయమని చెప్పారు. తప్పు చేసిన వారు తప్పించుకోలేరని హెచ్చరించారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శులు హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డి, సూర్యనారాయణ రావు, యాదగిరి రాంప్రసాద్, సుబ్బారెడ్డి,లు పాల్గొన్నారు.

ఘనంగా చౌడేశ్వరి గ్రామోత్సవం

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలో పులికుంట గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవత గ్రామోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. వేకువజామునే వేద పండితులు సుబ్రమణ్యం శర్మ ఆద్వర్యంలో ఉత్సవ మూర్తికి ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహ దాత విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి కుటుంబీకులచే ఉత్సవ మూర్తికి అభిషేకాలు నిర్వహించారు.అనంతరం అమ్మవారిని ప్రత్యేక పల్లకిలో వుంచి 12 పల్లెలలో గ్రామోత్సవం నిర్వహించారు. శనివారం మూల విరాట్ మూర్తికి పులికుంట వంశస్తులచే ప్రథమ పూజలు నిర్వహించడంతో జాతర ఆరంభం అవుతుంది. రాత్రికి నిండు తిరునాళ్ళ ఆదివారం మైల తిరునాళ్ళ జరుగుటకు ఏర్పాట్లు చేశారు.

బుగ్గ వంకలో పూడికతీత పనులు చేపట్టాలి

- సిపిఐ నగర కార్యదర్శి యస్.వెంకట శివ

విశాలాంధ్ర-కడప రూరల్: కడప నగర పరిధిలోని అల్మాస్ పేట బ్రిడ్జి నుండి పాలెంపల్లి బైపాస్ రింగ్ రోడ్డు మధ్యనున్న బుగ్గ వంకలో జంగిల్ క్లియరెన్స్ పూడికతీత పనులను వెంటనే చేపట్టాలని సిపిఐ కడప నగర కార్యదర్శి యస్.వెంకట శివ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక 50 డివిజన్ పరిధిలోని రూకవారి పల్లె, పాలెం పల్లెలో సిపిఐ నాయకులు స్థానిక ప్రజలు రైతుల నుంచి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వెంకట శివ మాట్లాడుతూ 2020 వ సంవత్సరం నవంబర్ లో నివార్ తుఫాన్ వరదల వల్ల బుగ్గ వంక పరివాహక ప్రాంతంలోని రైతాంగ పంట పొలాలన్నీ నీట మునిగిపోయి ఇసుక, మట్టి మేటతో తీవ్ర నష్టం జరిగిందన్నారు. అలాగే అల్మాస్‌పేట, ఏ వన్ నగర్, సాయిపేట, రూకవారి పల్లె, పాలెం పల్లె, బచ్చుం పల్లె తదితర ప్రాంతాలలో బుగ్గవంక వరదనీటి వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. నాటి ప్రభుత్వం బుగ్గ వంక కు ఇరువైపులా రక్షణ గోడలు కట్టి, అప్రోచ్ రోడ్లు, సుందరీకరణ పనులు చేపట్టి అభివృద్ధి చేస్తామని చెప్పినప్పటికీ ఆచరణలో చేపట్టలేదన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం బుగ్గ వంకలో పైభాగాన జంగిల్ క్లియరెన్స్ చేపట్టి న విధంగానే ఈ పనులను దిగువనున్న అల్మాస్ బ్రిడ్జి నుండి పాలెంపల్లి బైపాస్ రింగ్ రోడ్డు వరకు బుగ్గవంక లో ఉన్న కంపచెట్లు, జమ్మూ, తదితర పిచ్చి మొక్కల పూడిక తీత పనులు చేపట్టి సుందరీకరణకు శ్రీకారం చుట్టాలన్నారు. బుగ్గ వంక సర్వే చేపట్టి ఆక్రమణలు తొలగించాలన్నారు. రానున్న కాలంలో బుగ్గవంక రక్షణ గోడలు,40 అడుగుల అప్రోచ్ రోడ్డు పనులు చేపట్టేందుకు తగు చర్యలు చేపట్టాలన్నారు. గత కొద్ది కాలంగా ఈ ప్రాంతం బుగ్గ వంక సమస్యపై సంబంధిత జిల్లా ఉన్నతాధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించామన్నారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు టక్కోలి మనోహర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పకీరప్ప, వీర సుబ్బారెడ్డి, నాగ సుబ్బయ్య, వెంకటరమణ, వెంకట సుబ్బారెడ్డి స్థానిక రైతాంగం, ప్రజానికం తదితరులు పాల్గొన్నారు.

కొత్తరేషన్ కార్డులకు నిబంధనలు సడలించాలి

- ఔట్‌సోర్సింగ్ స్కీం వర్కర్లకు అందరికి ఇవ్వాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్: కొత్త రేషన్ కార్డు వరకు లేనిపోని నిబంధనలు పెట్టకుండా సరళతరం చేసి కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ స్కీం కార్మికులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేటట్లు చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వానికి ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు కేసి బాదుల్లా విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక హెచ్ఎంఎస్ భవన్‌లో ఏఐటియుసి నగర అధ్యక్షులు సుబ్బరాయుడు సమక్షంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాదుల్లా మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డు దారులకు సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించిన ఆనందం ఆన్లైన్ కష్టాలతో పాటు లేనిపోని నిబంధనలతో సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హౌస్ హోల్డ్ మ్యాపింగ్ ప్రామాణికంగా తీసుకుని ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరణ రేషన్ కార్డుల జారీ విభజన కొత్త కుటుంబ సభ్యులకు చేర్పులు మార్పులు తొలగింపులు, చిరునామా మార్పులకు అవకాశాలు కల్పించడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వివాహమై పిల్లలు ఉన్నవారు తప్పనిసరిగా మ్యారేజ్ సర్టిఫికెట్ అవసరం లేదని సాక్షాత్తు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రజా ప్రతినిధులు ప్రకటించినప్పటికీ ఆచరణలో ఆన్లైన్లో కష్టాలు తీరడం లేదన్నారు. హౌస్ హోల్డ్ మ్యాపింగ్ నిబంధన తొలగించడంతోపాటు ఆధార ఆధారంగానే దరఖాస్తులు స్వీకరణ ఉండాలని మ్యారేజ్ సర్టిఫికెట్ నిబంధన తొలగించి వీఆర్వో లేదా సంబంధిత పంచాయతీ కార్యదర్శి ధ్రువీకరణతో ఆన్లైన్ చేసే అవకాశం కల్పించి బయోమెట్రిక్స్ తోపాటు ఓటిపి ఆప్షన్ ఇవ్వాలని ఉమ్మడి కార్డులో ఉన్న ఎంతమంది అయినా విడిగా కార్డులకు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు తప్పనిసరిగా రేషన్ కార్డు అవసరము కాబట్టి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ స్కీం కార్మికులు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న వీరందరికీ గత ఎన్నికల సమయంలో నూతన రేషన్ కార్డులు ఇస్తామని వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రారంభమైన దుర్గమ్మతల్లి వార్షికోత్సవ మహోత్సవం

విశాలాంధ్ర-గాలివీడు: మండలపరిధి గుండ్లచెరువు గ్రామం పెద్దచెరువు ఒడ్డున వెలసిన గ్రామదేవత శ్రీ దుర్గాదేవి 12వ వార్షికోత్సవాన్ని గ్రామ ప్రజలు, వేదపండితులచే ఘనంగా ప్రారంభించారు. శుక్రవారం అమ్మవారికి శాస్త్రోక్తంగా పూజాభిషేకాలు నిర్వహించారు. శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అన్న ప్రసాదాల వితరణ కార్యక్రమం జరపబడునన్నారు. ఆదివారం అలంకరించిన చాందినీబండ్లను ఊరేగిస్తూ మొక్కుల రూపంలో అమ్మవారికి బోనాలు సమర్పించుకుంటారు. వార్షికోత్సవం సందర్భంగా గ్రామం అంతా పండుగ వాతావరణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

పాలీసెట్‌లో శ్రీనివాస పాఠశాల విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-వేంపల్లి: పాలీసెట్‌లో వేంపల్లి శ్రీనివాస పాఠశాలకు చెందిన విద్యార్థి అరవింద్ రెడ్డి ప్రతిభ చాటినట్లు అ పాఠశాల కరస్పాండెంట్ కేశవులు తెలిపారు. గురువారం విడుదలైన పాలీసెట్ ఫలితాల్లో అరవింద్ రెడ్డి కి 120 మార్కులకు109 మార్కులు వచ్చినట్లు కరస్పాండెంట్ కేశవులు తెలిపారు. దీంతో అరవింద్ రెడ్డికి రాష్ట్ర స్థాయిలో 1882 ర్యాంకు వచ్చినట్లు చెప్పారు. ఎలాంటి కోచింగ్ లేకుండా పాలీసెట్ పరీక్షల్లో అత్యంత ప్రతిభ చాటినట్లు చెప్పారు. పదోతరగతి పరీక్షల్లో కూడ 600కు 591 మార్కులు సాధించినట్లు చెప్పారు. పాఠశాల శ్రమకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. పాలీసెట్‌లో మంచి మార్కులు సాధించిన విద్యార్థి అరవింద్ రెడ్డిని కరస్పాండెంట్ కేశవులు అభినందించారు.

104 వైద్యసేవలపై అవగాహన

విశాలాంధ్ర-తొండూరు: మండలంలోని బోడివారిపల్లి గ్రామంలో శుక్రవారం డాక్టర్ ఆరిపుల్లా ఆధ్వర్యంలో 104 వైద్య సేవలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకుని ప్రజలతో కలిసి నిర్వహించారు, ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఖజా మొహిద్దీన్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ. మూడు పద్ధతులను పాటించండి, డెంగ్యూను ఓడించండి. పరిశీలన, పరిశుభ్రత, మూతలు ఉంచడం. ద్వారా డెంగ్యూ నివారించవచ్చని తెలిపారు.డెంగ్యూ కారక లార్వా లను గుర్తించుట, డ్రైడే ఫ్రైడే పాటించడం ద్వారా, నీటిపాత్రలపై మూతలు ఉంచడం ద్వారా డెంగ్యూ వ్యాధికి నివారించ వచ్చని తెలిపారు. అలాగే అంగన్వాడీ కేంద్రం మల్లెల యందు నిర్వహించిన యువ కిషోరం కార్యక్రమం లో హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య యుక్త వయసు బాలికలకు రక్తహీనతకు గా కారణాలు, లక్షణాలు, నివారణ మార్గాలు, తీసుకోవలసిన ఆహారపదార్థాలు గురించి, వ్యాధి తీవ్రత గురించి, జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. ఈ పర్యటనలో మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేష్ కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ,సూపర్ వైజర్.శశికళ, మహిళా పోలీసు శ్రావణి, ఏఎన్ఎం వరలక్ష్మి ఆశాకార్యకర్త, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తూపల్లెలో ఆగిపోయిన రోడ్డు నిర్మాణ పనులు

- వీధిలో నిలిచిన వర్షపు నీరు
- అవస్థలు పడుతున్న ప్రజలు

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి మండలంలోని అలిరెడ్డిపల్లె పంచాయతీ పరిధిలోని తూపల్లెలో రోడ్డు పనులు నిలిచి పోయాయి. దీంతో కురిసిన కొద్దిపాటి వర్షానికే రోడ్డుపై మడుగుల వర్షపు నీరు నిలిచి పోయింది. రోడ్డుపై వర్షపు నీరు నిలిచి పోవడంతో అ రహదారిలో వెళ్లే రైతులు, ప్రజలు అవస్థలు పడుతూ వర్షపు నీటిలోనే నడుస్తున్నారు. కొన్ని ఎళ్లు నుండి తూపల్లె గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్ద వర్షపు నీరు నిల్వ ఉండడంతో సిమెంట్ వేయాలని టిడిపి నేతలు ఎమ్మెల్సీని కోరడంతో రూ 10 లక్షలతో సిమెంట్ రోడ్డు వేసేందుకు నిధులు మంజూరు చేయడం జరిగింది. దీంతో సిమెంట్ రోడ్డు పనులు చేసేందుకు కంకరను కూడ తొలి పనులు చేసేందుకు సిద్ధం చేశారు. అయితే టిడిపికి చెందిన మరో వర్గం నేతలు రోడ్డు పనులు జరగకుండా అడ్డుకున్నారు. దీంతో రోడ్డు పనులు జరగకుండా నిలిచి పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల వద్ద వర్షపు నీరు నిల్వ ఉండడంతో పాఠశాలలు తెరిచిన తర్వాత విద్యార్థులు కూడ మురికి నీటిలోనే పాఠశాలకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది. పాఠశాల వద్ద వర్షపు నీరు నిల్వ లేకుండా ఉండేందుకు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు తొలిగేందుకు సిమెంట్ రోడ్డు వేస్తే బాగుంటుందని అ గ్రామంలోని మరి కొందరు అంటున్నారు. ఏది ఏమైనప్పటికి వర్గ పోరుతో ఆరకొరగా జరుగుతున్న అభివృద్ధి పనులకు చెందిన సిమెంట్ రోడ్డు పనులు అగి పోవడం జరిగింది.

మైనార్టీ నాయకున్ని పరామర్శించిన ఎంపీపీ

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు జకీర్ బామ్మర్ది ఇటీవల విద్యుత్ షాక్ కు గురై గాయాల పాలై చికిత్స నిమిత్తం విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో శుక్రవారం స్థానిక ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్ లు పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరుపై ఆరా తీసి సంబంధిత శాఖ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి క్షతగాత్రుడికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శంకర్ నాయుడు, మైనార్టీ నాయకులు చాన్ భాషా, తదితరులు ఉన్నారు.

నేడు స్వామివారి కళ్యాణం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామం జంకల వడ్డేపల్లిలో నేడు అంగరంగ వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం జరగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పేర్కొన్నారు. ఉదయం ప్రాతః కాల పూజ, హోమము అనంతరం 10:30 గంటల నుంచి 12 గంటల లోపల శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం జరుగుతుందన్నారు. కళ్యాణోత్సవం అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. సాయంత్రం ఏడు గంటల నుంచి స్వామివారి గ్రామోత్సవం మేళ తాళాలతో, బాణ సంచాలతో, చెక్కభజనలతో, కోలాట బృందాలతో అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు. కావున యావన్మంది భక్తాదులు కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు కోరారు.

ఆర్ఎంపి వైద్యం వికటించి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రామసముద్రం : ఆర్ఎంపి వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగు చూసింది కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు చిత్తూరు జిల్లా పాలసముద్రం మండలం టివిఎన్ఆర్ పురం గ్రామానికి చెందిన రామ్మూర్తి రాజు (45) కర్ణాటక రాష్ట్రం శ్రీనివాసపురం తాలూకా రాజ గుండ్ల హళ్లి గ్రామంలో వివాహం చేసుకొని జెసిబి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం కాస్త అనారోగ్యంగా ఉందని చెప్పడంతో ఓ ఆర్ఎంపి వైద్యుడు నరానికి ఇంజక్షన్ చేశాడు కొద్దిసేపటి తర్వాత నోటిలో నురుగు రావడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వెంటనే రామసముద్రం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు కుటుంబ యజమానిని కోల్పోవడంతో ఆ కుటుంబం రోడ్డున పడిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఒక వ్యక్తి మృతికి కారణమైన ఆర్ఎంపి వైద్యుని పై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు

ఆప్దద ప్రబంధన్ పురస్కార్-2026కు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా అగ్నిమాపక అధికారి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ వారి సూచనలతో, జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి వారి ఆదేశాల మేరకు సుభాష్ చంద్రబోస్ ఆప్దద ప్రబంధన్ పురస్కార్-2026 కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అగ్నిమాపక అధికారి ధర్మారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026 సంవత్సరానికి సంబంధించిన ఈ పురస్కారం కోసం ఆన్లైన్ లో అవార్డ్స్ డాట్ జీవోవీ డాట్ ఇన్ అనే పోర్టల్ ద్వారా 30.09.2025 వరకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం విపత్తు నిర్వహణ రంగంలో అద్భుతమైన సేవలందించిన వారికి, ఇన్స్టిట్యూషన్స్ కు "సుభాష్ చంద్రబోస్ ఆప్దద ప్రబంధన్ పురస్కారం"ను అందజేస్తోందని తెలిపారు. పూర్తి వివరాలు మరియు ఆన్లైన్ దరఖాస్తు ఫారమ్ వెబ్సైట్ లో అందుబాటులో ఉన్నాయన్నారు. అభ్యర్థులు, ఇన్స్టిట్యూషన్స్ వారు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, తమ సేవలకు గుర్తింపును పొందేందుకు నిర్ణీత సమయంలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నామని ఆయన తెలిపారు.

పట్టణ ప్రజల పై ఎటువంటి పన్నుల భారం పడదు

గ్రేడ్ - 3 మున్సిపాలిటీతో ఎక్కువ నిధులు వస్తాయి- మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు నగర పంచాయతీ నుండి గ్రేడ్ -3 మున్సిపాలిటీగా రూపాంతరం చెందిందని దీంతో పట్టణ ప్రజల పై ఎటువంటి పన్నుల భారం పడదని మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జమ్మలమడుగు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి మరియు మున్సిపల్ ఉద్యోగులు మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దేవగుడి నారాయణరెడ్డి మాట్లాడుతూ నేటి నుండి జమ్మలమడుగు నగర పంచాయతీ కాదని ఇకపై జమ్మలమడుగు మున్సిపాలిటీ గా రూపాంతరం చెందిందన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి సురవతో జీవో నంబర్.84 తో జమ్మలమడుగు నగర పంచాయతీ గ్రేడ్ 3 మున్సిపాలిటీగా ఏర్పాటు అయిందన్నారు. ఆదినారాయణ రెడ్డి, భూపేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి గత అనుభవాలతో తోడ్పాటుతో పలుమార్లు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను విన్నవించి గ్రేడ్ - 3 మున్సిపాలిటీ చేయడం ఎంతో అభినందనీయ మన్నారు. జమ్మలమడుగు మున్సిపాలిటీ గ్రేడ్ -3 గా మారడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు అధికంగా రావడం వలన పట్టణం మరింత అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. జమ్మలమడుగు గ్రామ పంచాయతీ నుండి నగర పంచాయతీ చెయ్యడంలో కూడా ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ప్రధాన పాత్ర ఎంతో ఉందని గుర్తు చేశారు. జమ్మలమడుగు నగర పంచాయతీ గ్రేడ్ 3గా గత ప్రభుత్వంలోనే మారాల్సి ఉండగా అప్పటి వైకాపా ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నిర్లక్ష్యం కారణంగానే ఎలాంటి అభివృద్ధికి జరగలేదని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో జమ్మలమడుగు పట్టణ ప్రజల సహకారంతో జమ్మలమడుగు మున్సిపాలిటీ గ్రేడ్ - 3 నుండి గ్రేడ్ 2 గా మారితే మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు పెరగడమే కాక మరింత అభివృద్ధి జరిగే అవకాశం ఉందని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర-పులివెందుల: ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారని బిజెపి పులివెందుల అధ్యక్షులు నవీన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయాల్లో కొత్త రేషన్ కార్డులకు సంబంధించి ఈ ప్రక్రియ కొనసాగు తుందన్నారు. మనమిత్ర క్రమంలో రేషన్ కార్డుల దరఖాస్తుల పురోగతిని ఆన్లైన్ లో చూసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందన్నారు. కొత్తగా రేషన్ కార్డులు స్మార్ట్ కార్డు రూపంలో ఉచితంగా ఇస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపినట్లు నవీన్ వెల్లడించారు. ప్రస్తుతం రేషన్ కార్డులు ఉన్నవారికి కూడా స్మార్ట్ కార్డులు అందజేస్తామని తెలిపారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. ఈ నెల 15 నుంచి వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరసరఫరాల శాఖ సేవలు అందుబాటులో ఉంటుం దని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

తిరంగా యాత్రలో హౌజ్‌కమిటీ చైర్మన్

విశాలాంధ్ర- పులి వెందుల: ఆపరేషన్ సింధూర్ తిరంగా యాత్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విజయవాడ లోని ఎం. జి. రోడ్డు నందు గల మున్సిపల్ స్టేడియం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏపీ స్టేట్ హజ్ కమిటీ చైర్మన్ షేక్. హస్సన్ భాషా,స్టేట్ హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మహబూబ్‌బాషా (పులివెందుల), రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్లూరి. ధర్శిత్ పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజలు చిన్నారులను తమ సాంస్కృతిక నాట్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. దేశం మొత్తం భారత సైన్యానికి తోడుగా ఉంటుందని దేశ భక్తి పాటల, ఆటలతో ప్రదర్శించారు. అనంతరం హజ్ కమిటీ పెద్దలు మాట్లాడుతూ దేశ సైనికులకు దేశం ఎప్పుడు తోడుగా ఉంటుందన్నారు. అలాగే భారత దేశం కోసం మేము కూడా అనగా మైనార్టీలము కూడా ఎల్లప్పుడు తోడుగా ఉంటాం జై హిందూస్తాన్, జై జై హిందూస్తాన్ అని తెలపడం జరిగింది. కార్యక్రమంలో మైనార్టీ సభ్యులు సయ్యద్. మోహిబ్, ఫజుల్ రహమాన్, షేక్. సమద్ పాల్గొన్నారు.

హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్ టెక్నాలజీలో

డిప్లొమా కోర్సు ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఎస్.పి.కె.ఎం. ఇండియన్ ఇన్స్టిట్యూట్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ నందు 2025-2026 విద్యా సంవత్సరానికి హ్యాండ్లూమ్ మరియు టెక్స్‌టైల్ టెక్నాలజీలో 1వ సంవత్సరం (3) సంవత్సరాల డిప్లొమా కోర్సు మరియు డైరెక్ట్ 2వ సంవత్సరం (లాటరల్ ఎంట్రీ)లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరడం జరుగుతోందని ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ, వెంకటగిరి ఒఎస్‌డి ఎస్.గిరిధర్ రావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంకటగిరిలో గల ఎస్‌పికెఎం ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ నందు 53 సీట్లకు, తమిళనాడులోని సేలం నందు 12 సీట్లకు, కర్నాటకలోని గడగ్ నందు 4 సీట్లకు 3 సంవత్సరముల హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ టెక్నాలజి డిప్లొమా కోర్సులో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవని అన్నారు.అర్హతలు 10వ తరగతి లేదా తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై యుండవలెను. వయస్సు : జూలై నెల 1వ తేది నాటికి బి.సి. మరియు జనరల్ కేటగిరిలకు 15 నుండి 23 సంవత్సరములు మధ్య ఉండవలెను. ఎ.కు/ఎ.తె. వారికి 25 సంవత్సరముల వరకు. లిటెరల్ ఎంట్రీ : మూడు సంవత్సరాల డి.హెచ్.టి.టి కోర్సు నందు, ఇంటర్మీడియట్ ఎంపీసీ ఇంటర్మీడియట్ ఒకేషనల్ (టెక్స్టైల్స్), ఐటీఐ (2 సంవత్సరములు) కోర్సులందు ఉత్తీర్ణులైన అభ్యర్థులకు నేరుగా డీహెచ్‌టీటీ రెండవ సంవత్సరము నందు ప్రవేశము కొరకై దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి. వివరాలకు 08625-295003,9399936872, 9866169908, 9010243054 సంప్రదించగలరని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

వైభవంగా గంగమ్మ జాతరకు ధ్వజారోహణం

విశాలాంధ్ర-వాయల్పాడు: ఏమస్థానిక ప్రాచీన నల్లవీర గంగాభవాని అమ్మవారి జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆరో రోజు శుక్రవారం ఆలయంలో అశేష భక్తజనం నడుమ వేదపండితుల మంత్రాల మధ్య ధ్వజా రోహణ కార్యక్రమాన్ని కనులపండువుగా నిర్వహించారు. అంతకు మునుపు ఆలయంలో సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమై నిత్యసేవలు యధావిధిగా జరిగాయి అనంతరం శేషపోయుట, అఖండ జ్యోతి, కలశ స్థాపన కార్యక్రమాల అనంతరం ధర్మకర్త మొర్రం రెడ్డి రాంకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా ధ్వజా రోహణ కార్యక్రమాలు నిర్వహించారు రాత్రి శాస్త్రోక్తంగా ఉలవదేవర, భక్తజనం జాగారం తదితర కార్యక్రమాలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు నేడు 17 వ తేదీ శనివారం పాల పొంగుదేవర, 18వ తేది ఆదివారం అమ్మవారికి దీలు బోనాలు సమర్పించుట, పుష్పపల్లకి, 19వ తేది సోమవారం దోపు తిరుణాళ్లతో జాతర మహోత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కోసూరి చంద్రమౌళి, తబూల ఆనందశెట్టి, రమణారెడ్డి, బలరాం, మురళి, బొక్కసం రామకృష్ణ, ఆనంద, కృష్ణమూర్తి, రాజగోపాల్, భక్తులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అవసరం

విశాలాంధ్ర-వాయల్పాడు: వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తే దోమల నివారణతో డెంగ్యూని దూరం చేయొచ్చని మండల వైద్యాధికారి జులేఖ బేగం అన్నారు. మండలంలోని చింపర్తి పీహెచ్సి ఆసుపత్రిలో శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని డెంగ్యూ నివారణ పద్ధతులపై అవగాహన సదస్సును నిర్వహించారు. అంతకు మునుపు వైద్యసిబ్బంది చింతపర్తి పురవీధుల్లో డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సదస్సును ఉద్దేశించి డాక్టర్ జులేఖబేగం మాట్లాడుతూ ఇంటిపరిసరాల్లో అనవసర నీటి నిల్వలు, అపరిశుభ్ర ప్రదేశాలు, మురుగునీటి నిల్వలు ఉండడం వల్ల దోమల వ్యాప్తి చెంది డెంగ్యూ ప్రబలే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి మనిషి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తే దోమల నివారణతో పాటు డెంగ్యూని దూరం చేయవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మహమ్మద్ రఫీ, సుధాకర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

శ్రీ శివసత్య బాలయోగి మహారాజ్ స్వామి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రము పరిధిలోనే వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ శివ సత్య బాలయోగి మహారాజ్ ఆశ్రమం నందు స్వాములవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఈ నెల 18,నుండి19 వరకు జరుగుతాయని భక్తుబంధం పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ తెలిపారు. 18వ తేదీ ఉదయం తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు ప్రార్థన పూజలు గణపతి హెూమం గ్రామ దేవత బలి పూజ క్షీరాదివాసం, పుష్ప దీసం 19వ తేదీ ఉదయం 5 గంటల నుండి 6 సమయంలో వివిధ కార్యక్రమాలు ప్రతిష్టపన పూజ దేవత ధర్మం నిరీక్షణ కల్ప పూజ హెూమం గణపతి నవగ్రహ గ్రామ దేవత హెూమం సద్గురు హెూమం మంగళహారతి నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్క భక్తుడు పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు తెలిపారు.

వధూవరులను ఆశీర్వదించిన ఆసం రఘురామిరెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక రామేశ్వరం రోడ్డులోని తొగట వీర క్షత్రియ కళ్యాణమండపం నందు త్యాగరాజ వీధి వాస్తవ్యులు ముక్కెర శ్రీను కుమారుడి వివాహ వేడుకలో మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కేసీకెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మెన్ ధనిరెడ్డి రామచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ గుడిలో చోరీ

విశాలాంధ్ర - సుండుపల్లె : వీరబల్లి మండలంలోని మట్లి పంచాయతీలో మట్లి పెద్దూరు కస్పాలో ఉన్న రేణుక ఎల్లమ్మ గుడిలో గురువారము రాత్రి సమయంలో చోరీ జరిగినట్లు స్థానికులు తెలిపారు. శుక్రవారం తెల్లవారి స్థానికులు కొందరు ఈ సంఘటనను గుర్తించి వెంటనే రూరల్ సిఐ వరప్రసాద్ కు, స్థానిక ఎస్సై మోహన్ నాయక్‌కు తెలియజేశారు. వెంటనే వారు స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ సంఘటన విషయంపై గుడి పూజారిని, స్థానికులను విచారించగా గుర్తు తెలియని వ్యక్తులు ఈ చోరీకి పాల్పడినట్లు చెప్పారు. గుడిలో ఉన్న ఉండిని పక్కన పొలాల్లోకి తీసుకెళ్లి పగలగొట్టి, అందులో ఉన్న నగదు నుండి తీసుకెళ్లి, కాళీ ఉండిపొలాల్లో వదిలి వెళ్ళిపోయారు. స్థానిక సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర -అట్లూరు: అందరి ఆశీస్సులతో డీసీసీ బ్యాంక్ అభివృద్ధికి కృషి చేస్తానని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం పులివెందుల పట్టణం లో పశ్చిమ రాయలసీమ శాసనమండలి సభ్యులు(ఎమ్మెల్సీ) భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి స్వగృహంలో ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఎమ్మెల్సీ భూమి రెడ్డి. రామ్ గోపాల్ రెడ్డి ని కలిసి జ్ఞాపిక, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. అనంతరం డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ను ఎమ్మెల్సీ భూమి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డి సత్కరించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు అన్ని విధాల అండగా ఉండాలని చెప్పారు. అనంతరం డీసీసీ బ్యాంక్ చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లు తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నవీన్ రెడ్డి,గురు ప్రసాద్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పట్ల నిర్లక్ష్యం చేస్తే ప్రమాదకరం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు:ప్రజలు పరిశుభ్రత పట్ల నిర్లక్ష్యం చేస్తే ప్రమాదకరం అని ప్రభుత్వ డాక్టర్లు రమేష్,నిమురుచి, సందీప్,మస్తాని పేర్కొన్నారు.శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రం నుండి డాక్టర్ ల అద్వర్యంలో జరిగిన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీటిని నిల్వ ఉంచకుండా శుభ్రం చేసుకోవాలన్నారు. దోమల వ్యాప్తిని సమూలంగా నిర్మూలించాలన్నారు. బస్టాండ్ కూడలిలో మానవహారం నిర్వహించి డెంగ్యూ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేసి స్థానికులలో చైతన్యం తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారిణి కృష్ణమ్మ,సూపర్ వైజర్ బాలకృష్ణంరాజు,,హెల్త్ అసిస్టెంట్ శివశంకర్ గౌడ్, పిహెచ్ ఎన్ జయలక్ష్మి, ఎఎన్ఎం లు,ఆశా కార్యకర్తలు తదితరులు ర్యాలీ లో, మానవహారం కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రధాన కాలువల నిర్మాణంనకు ప్రాధాన్యత ఇవ్వాలి

విశాలాంధ్ర-కొండాపురం: గాలేరు-నగిరి సుజల స్రవంతిలో ఎద్దుల ఈశ్వర్ రెడ్డి గండికోట జలాశయం అతి ముఖ్యమైనది. ఈ ప్రాజెక్టును శుక్రవారం ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.వి సుబ్బారెడ్డి, అనంతపురం జిల్లా కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరాంజనేయులు, సీపీఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు, ఏఐటీయూసీ కార్యదర్శి పి.వెంకటరమణల బృందం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గండికోట జలాశయం పూర్తి సామర్థ్యం 26.85 టీఎంసీలు. ఇక్కడ నుండి పైడిపాలెం, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌నకు ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని తరలిస్తారు. వామికొండ, సర్వరాయ సాగర్ ప్రాజెక్టులను ప్రధాన కాల్వ ద్వారా నీరు నింపుతున్నారు. అక్కడ నుండి పంట కాల్వలు లేకపోవడంతో నీరు పంటలు పండించుకొనే అవకాశం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నో సంవత్సరాల క్రితం కాలువ నిర్మాణం మొదటి దశ పనులు ప్రారంభమైన నేటికి పూర్తి కాలేదు. రెండో దశలో నగిరి వరకు కాలువ నిర్మాణాలు చేపట్టాలి. మొదటి దశ పూర్తి కావడానికే ఎన్నో సంవత్సరాల గడుస్తుంటే ఇక రెండో దశలో పనులు పూర్తి కావడానికి ఎంత సమయం పడుతోందో ఎవరికి అర్థం కావడం లేదని పేర్కొన్నారు. ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కాలువల నిర్మాణానికి అధిక నిధులు మంజూరు చేసి వెంటనే పూర్తి చేసి వచ్చే ఖరీఫ్ సీజన్‌కైనా పంటలకు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గండికోట జలాశయం ముంపు నిర్వాసితులకు భూములకు రావాల్సిన నష్ట పరిహారం చాలా మందికి నేటికి అందక కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని, ఇంకొందరికి ఇంటి నిర్మాణంకు సంబంధించిన పరిహారం అందలేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 3లక్షల 25వేల పునరావాస ప్యాకేజి పంపిణీ చేయలేదు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పునరావాస ప్యాకేజీ అందజేయాలని డిమాండ్ చేశారు.

డెంగ్యూపై అవగాహనా ర్యాలీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని టీబీ రోడ్డులో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వైద్యాధికారి హిమబిందు మాట్లాడుతూ మూడు పద్ధతులను పాటించి డెంగ్ జ్వరాన్ని ఓడించండి అని పిలుపునిచ్చారు. పరిశీలించండి, శుభ్రం చేయండి, మూతలు పెట్టండి అని అన్నారు. తద్వారా డెంగీ జ్వరాన్ని పారదోలండి అని, అదేవిధంగా ఇంటి ప్రక్కల దోమల ఉత్పత్తి అయ్యే నీటి నిల్వలు ఉన్నాయేమో చూడాలని, అటువంటి నీటి నిల్వలను శుభ్రం చేయండి లేదా తొలగించండి, నీరు నిల్వ ఉండే తొట్టెలు డబ్బాలు వంటి వాటిపై మూతలు పెట్టండి. దోమతెరలు వాడండి ఈ జాగ్రత్తలు పాటించడం వలన, దోమల వలన వచ్చు మలేరియా, ఫైలేరియా డెంగ్యూ జ్వరం, చికెన్ గున్యా, మెదడు వాపు వంటి జ్వరాలను నిర్మూలించవచ్చని తెలియజేశారు. హెల్త్ ఎడ్యుకేటర్ శోభారాణి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధిని నిరోధించేందుకు అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ సుబ్బారెడ్డి, హెల్త్ సెక్రటరీలు, ఆశా కార్యకర్తలు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి

విశాలాంధ్ర - సుండుపల్లె : ప్రజలందరు ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని సుండుపల్లె పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ పి.ఆయుబ్‌ఖాన్ పేర్కొన్నారు. సుండుపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణంలో శుక్రవారం పిసిఎస్ఎస్ఐఐ ఎన్‌జిఓ ఆధ్వర్యంలో ఎయిడ్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ పి.ఆయుబ్‌ఖాన్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎయిడ్స్ రహిత సమాజం కోసం విద్యావంతులు ప్రజలను చైతన్యవంతులు చేయాలని కోరారు. సమావేశంలో ప్రాజెక్ట్ మేనేజర్ స్వాతి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి ఎలా వ్యాప్తి చెందుతుంది, ఎయిడ్స్ వ్యాధి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి తదితర అంశాలను ఆమె వివరించారు. ఎయిడ్స్ వ్యాధిగ్ర స్తుల పట్ల చిన్నచూపు చూడరాదని సమాజంలో కలిసిమెలిసి జీవించే దానికి అందరూ సహకరించాలని ఆమె కోరారు. కండోమ్ యొక్క ఉపయోగాలు ప్రజలకు అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, ప్రజలు, ఓఆర్‌డబ్ల్యు సుహాసిని, పిఈ రమణమ్మ పాల్గొన్నారు.

డీసీసీ బ్యాంక్ చైర్మన్‌ను అభినందనలు

విశాలాంధ్ర -అట్లూరు: ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి వియ్యంకులు డాక్టర్ రాఘవ రెడ్డి ని పులివెందుల లోవారి నివాసంలో శుక్రవారం డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీసీ బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డిని డాక్టర్ రాఘవరెడ్డి పూలమాల,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గురు ప్రసాద్ రెడ్డి, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బీఫారం లేకుండా

గెలిచే సత్తా మున్సిపల్ చైర్మన్‌కు ఉందా

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర రాజీనామా పై మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఘాటుగా స్పందించారు. వైయస్సార్సీపి పార్టీ బీఫారంపై గెలిచిన మాచనూరు చంద్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత వైయస్సార్సీపి పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్నారని అన్నారు. పార్టీ బీఫారంపై గెలిచిన కౌన్సిలర్లను నా కౌన్సిలర్లు అనడం సిగ్గుచేటని ఎద్దేవా చేశాడు. వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు మా పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డిని కలవాలని కోరితేనే తీసుకెళ్లానని అన్నారు. మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర జగన్మోహన్ రెడ్డిని కలవాలని నన్ను ఎప్పుడు అడగలేదని అన్నారు. సుమారు సంవత్సరం రోజుల నుండి ఆయన నాతో కలిసిన దాఖలాలే లేవన్నారు. సాధారణ కౌన్సిలర్లు పార్టీ కార్యకర్తలు నేరుగా జగన్మోహన్ రెడ్డిని కలుస్తున్నారని అలాంటిది ఒక మున్సిపల్ చైర్మన్ అనుకుంటే జగన్మోహన్ రెడ్డిని కలవలేరా అని ఎద్దేవా చేశారు. వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లను మభ్యపెట్టి తనస్వార్థ ప్రయోజనాల కోసం పార్టీలో చీలిక తెచ్చి పార్టీ మారాలని దురుద్దేశంతోనే పొంతన లేని సాకులు చెబుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి మైదుకూరు పట్టణ అధ్యక్షుడు లింగన్న, వైఎస్ఆర్సిపి మున్సిపల్ వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మేయర్ గురించి మాట్లాడే అర్హత మీకుందా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైసీపీ తరపున కార్పొరేటర్లుగా గెలిచి, లక్షలాది రూపాయలు అక్రమంగా సంపాదించి, విలువలు సాంప్రదాయాలకు పాతర వేసి స్వలాభం కోసం టిడిపిలో చేరి మేయర్ సురేష్ బాబు పై మాట్లాడే స్థాయి మీకుందా! అని వైసిపి నాయకులు, కార్పొరేటర్లు మండిపడ్డారు. శుక్రవారం వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మొదట నగరపాలక సంస్థ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వర్ధిని కన్‌స్ట్రక్షన్ పేరుతో మేజర్‌ని మేయర్ సురేష్ బాబు కొడుకు నిర్మాణ సంస్థను ప్రారంభిస్తే దీనిలో ఆయనకు ఏమి సంబంధం అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం టిడిపిలో చేరిన మీరా నీతులు చెప్పేదని ప్రశ్నించారు. వచ్చే స్థానిక సంస్థలలో ఎన్నికలలో కూడా మరోసారి సురేష్ బాబు మేయర్ గా పనిచేస్తారని, ఎవరూ అడ్డుకోలేరని సవాల్ చేశారు. కడప నగర అభివృద్ధికి సురేష్ బాబు శక్తివంచన లేకుండా కృషి చేశారన్నారు. కేవలం ఎమ్మెల్యేకు కుర్చీ వేయలేదని కోపంతో కక్షగట్టి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని వివరించారు. మహానాడు కోసం విచ్చలవిడిగా కోట్లు దండుకుంటున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు షఫీ, బాలస్వామి రెడ్డి, వీరారెడ్డి, రామలక్ష్మణ్ రెడ్డి, నాయకులు జయచంద్రా రెడ్డి, శ్రీరంజన్ రెడ్డి, మోతుకూరు సుబ్బరాయుడు, వెలిగండ్ల లక్ష్మయ్య,ఐస్ క్రీమ్ రవి, మల్లికార్జున కిరణ్, దాసరి శివ వినోద్, త్యాగరాజు, బసవరాజులు పాల్గొన్నారు.

వైకాపా, టిడిపి కూటమి పార్టీలు దొందూ దొందే

- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, రాజ్య సభ మాజీ సభ్యులు

విశాలాంధ్ర-జమ్మలమడుగు: వైకాపా, టిడిపి కూటమి దొందూ దొందే అని, రాష్ట్రానికి రాహు కేతువులుగా దాపురించాయి అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. జమ్మలమడుగు లో శుక్రవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ అరచేతిలో వైకుంఠం చూపిస్తే చంద్రబాబు కైలాసం చూపిస్తున్నారని అన్నారు. రాష్ట్ర పరిస్థితి పెనం మీద నుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్టు తయారైందని అన్నారు. వైకాపా రాష్ట్రాన్ని అప్పుల, అరాచక, ఆటవిక, మద్య, జూద, డ్రగ్, గంజాయి ఆంధ్ర ప్రదేశ్ గా చేసిందన్నారు.. కూటమి పాలన అంతకంటే అధ్వాన్నంగా తయారైంది. మండలానికి నాలుగు మద్యం షాపులు,నలభై బెల్టు షాపులు అన్నట్లు మద్యం పాలసీ తయారయింది అని అన్నారు. పాఠశాలల్లో కూడా డ్రగ్స్, గంజాయి ప్రవేశించాయి అని దుయ్యపట్టారు.వైకాపా కంటే ఎక్కువ గా అప్పులు చేస్తోంది అని విమర్శించారు.ప్రజల పై రూ.15485 కోట్ల అదనపు భారం విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో మోపింది అని అన్నారు.నిరుద్యోగ భృతి ,తల్లికి వందనం,అన్నదాత సుఖీ భవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆడ బిడ్డ నిధి అమలు కాలేదన్నారు. రాష్ట్ర ప్రగతి కాంగ్రెస్ తోనే సాధ్యం అని తులసి రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో జమ్మలమడుగు కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త సింగం శివ మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాముల బ్రహ్మా నంద రెడ్డి, పూల నజీర్, జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, జమ్మలమడుగు పట్టణ అధ్యక్షుడు రాజేష్, పెద్దముడియం మండల శాఖ అధ్యక్షుడు అబ్దుల్ రషీద్, మర్రి ప్రకాశం, యం.యస్.కే. ప్రసాద్, అమర్‌నాథ్ రెడ్డి, ఉత్తన్నరాజు, రమణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరంలో మొదలైన సరస్వతి పుష్కరాలు

- ఉచిత అన్నప్రసాద వితరణలో పాల్గొన్న ఎన్.మునిగోపాలకృష్ణ, ధనలక్ష్మి
- అభినందించిన రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి

విశాలాంధ్ర-మదనపల్లి: ఈ నెల 15వ తేది నుండి 26 వరకు 12 రోజులు పాటు జరిగే కాళేశ్వరంలోని సరస్వతి పుష్కరాలను పురస్కరించుకొని ద్వారక తిరుమల ఏపి సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ నారాయణ మూర్తి శ్రీవేంకటేశ్వర నిత్య అన్నదాన ట్రస్టు ద్వారకా తిరుమల ఆధ్వర్యంలో సరస్వతి పుష్కరాలలో పాల్గొనే భక్తులకు ఉచిత అన్నప్రసాద కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా మదనపల్లి నుండి సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాల కృష్ణ, ఎపి స్టేట్ ప్రివిలేజ్ కమిటి లైఫ్ మెంబర్ ధనలక్ష్మి లు ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మునిగోపాలకృష్ణ భక్తులకు ఉచిత అన్నప్రసాద వితరణ చేస్తున్న నారాయణ మూర్తిని ఘనంగా సన్మానించారు.మునిగోపాలకృష్ణ, ధనలక్ష్మి దంపతులను దుశ్శాలువ, జ్ఞాపిక, పంచక పుస్తకముతో సన్మానించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య సహకారాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పురుషోత్తమ్, కోశాధికారి లక్ష్మీ నారాయణ శాస్త్రి, ట్రస్ట్ బోర్డు మెంబర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

లింగాల మండలంలో హార్టికల్చర్ పథకాలపై గ్రామ సభలు

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండల వ్యాప్తంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలం లోని అన్ని గ్రామ పంచాయతీలలో హార్టికల్చర్ పథకాలపై అవగాహన కల్పించే గ్రామ సభలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. లింగాల ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.ఏపీఓ గంగరాజు మాట్లాడుతూ, ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన రైతులు మరియు ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన సన్న, చిన్న కారు రైతులకు 25 రకాల పండ్ల తోటలు పెంచే అవకాశం కల్పించినట్లు తెలిపారు. మామిడి, చీని, నిమ్మ, జామ, సపోటా, నేరేడు, సీతాఫలం, రేగు, కొబ్బరి, దానిమ్మ, అంజీర, అవకాడో, చింత, డ్రాగన్ ఫ్రూట్ వంటి పండ్ల మొక్కలతో పాటు మల్లె, రోజా వంటి పూల మొక్కలను నాటవచ్చని సూచించారు. ఐదు ఎకరాలకు పైబడి భూమి ఉన్న రైతులకు కూడా హార్టికల్చర్ పథకాల్లో వెసులుబాటు కల్పించబడుతుందని వెల్లడించారు.తోటల చుట్టూ బౌటర్ క్రాప్‌గా కొబ్బరి, టేకు, వెదురు మొక్కలను నాటవచ్చని, గుంతల తవ్వకం, మొక్కల సేకరణ, ఎరువులు, పురుగుమందులు, నీటి తడులు, సేద్యం మరియు మొక్కల సంరక్షణ కోసం రైతులకి బిల్లులు నెల నెలా చెల్లించబడతాయని ఏపీఓ గంగరాజు తెలిపారు. ఆసక్తి గల రైతులు తమ గ్రామ సచివాలయాల్లో వీహెచ్‌ఏలను లేదా ఫీల్డ్ అసిస్టెంట్లను సంప్రదించి నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ గంగరాజు, వీహెచ్‌ఏ పవన్ కళ్యాణ్, ఫీల్డ్ అసిస్టెంట్ , రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి పేర్కొన్నారు. ఓబులవారిపల్లి మండలంలోని కొర్లకుంట గ్రామంలో రెండు కుటుంబాలు అనారోగ్యంతో భాధపడుతున్న ఎర్రబోలు రాణెమ్మ కు 41,278 రూపాయలు,వత్తలూరు తిరుమలరెడ్డి లక్ష్మమ్మ (మరణం)వారి వారసులు కుమార్ రెడ్డి కి 1,04,508 రూపాయల చెక్ లను తీసుకుని స్వయంగా వారి నివాసానికి వెళ్లి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో సింగమాల విశ్వనాథ్ రెడ్డి, మహేంధర్ రెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి,డిహెచ్ పిఎస్ నియోజకవర్గ నాయకులు మోడి శివయ్య, స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అద్భుత ఫలితాలు

విశాలాంధ్ర-మదనపల్లి: ప్రకృతి వ్యవసాయంతో అద్భుత ఫలితాలు సాధించవచ్చునని వ్యవసాయ నిపుణులు పేర్కొన్నారు. శుక్రవారం మహిళా సమాఖ్య కార్యాలయంలో వ్యవసాయ సిబ్బంది, డిఆర్డిఏ సిబ్బంది, గ్రామ సంఘం లీడర్లు, సంఘమిత్రాలు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, అందరితో కలిసి ప్రకృతి వ్యవసాయంపైన మండల స్థాయి ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక తయారు చేయడం, గ్రామస్థాయిలో వ్యవసాయ అనుబంధ శాఖల, గ్రామ మహిళా సంఘాల, సహకారంతో ప్రకృతి వ్యవసాయాన్ని పెంపొందించడం గూర్చి చర్చించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు పెరవలి రాజశేఖర్ నాయుడు, మొగ్గల మల్లికార్జునలని ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో మదనపల్లి ఏడీఏ శివ శంకర్, ఎంపీడీవో తాజ్ మస్రూర్, ఏపీవో సుబ్రహ్మణ్యం, ఏపిఎం చెన్నకేశవులు, ఏఓ నాగప్రసాద్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రవీణ్, ఖాదర్ భీ, సంఘమిత్రులు,మదనపల్లి రైతు సేవా కేంద్రాల సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.

పాకిస్తాన్ యుద్ధ క్షేత్రంలో నేలరాలిన తెలుగుబిడ్డ మురళి త్యాగం చిరస్మరణీయం

- ఎమ్మెల్యే, చైర్మెన్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: కాశ్మీర్ లో పాకిస్థాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందిన మురళినాయక్ త్యాగం చిరస్మరణీయం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి కొనియాడారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అధ్వర్యంలో ఎమ్మెల్యే, చైర్మెన్ పర్యవేక్షణలో శుక్రవారం సాయంత్రం నియోజకవర్గ అసెంబ్లీ కేంద్రం కోడూరు లో టోల్ గేట్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద వీరమరణం పొందిన మురళినాయక్ చిత్ర పటం వద్ద పూలు ఉంచి నివాళులు అర్పించారు.వీరమరణం పొందిన సైనికుల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. టిడిపి, జనసేన, బిజెపి, స్వయం సహాయక మహిళా సంఘాలు జాతీయ జెండాలు పట్టుకుని భారీ సంఖ్యలో ర్యాలీలో, సభలో పాల్గొన్నారు. దారిపొడవునా ఎమ్మెల్యే కి, చైర్మెన్ కు ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ తో ఉగ్రవాదుల వెన్నెముకని పాకిస్థాన్ చర్యల్ని సమర్థవంతంగా తిప్పికొట్టి ప్రజల్లో నమ్మకాన్ని దేశ ప్రతిష్టను పెంచి అంతర్జాతీయ సమాజంలో పాకిస్థాన్ ను ఒంటరిని చేసినందుకు సైనికులను అభినందిస్తూ ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టమన్నారు.మురళినాయక్ చిన్నవాడే అయినప్పటికీ దేశానికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.యావత్ భారతదేశం గర్వపడేలా వీరోచితంగా పోరాడి దేశ రక్షణలో తన వంతు భాధ్యతను నిర్వర్తించిన వీరుడన్నారు.దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన మురళి లాంటి వీర జవాన్ల త్యాగం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాదం నశించాలి అంటూ చేసిన నినాదాలతో ఆ ప్రాంగణం అంతా దద్దరిల్లిపోయింది. ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా అర్బన్ సిఐ కె హెమసుందర్ రావు వారి పోలీసు సిబ్బంది క్రమబద్ధీకరించారు.ఈ కార్యక్రమంలో తాతంశెట్టి నాగేంద్ర, పోతురాజు నవీన్ నార్జాల హేమరాజ్ బత్తిన వేణుగోపాల్ రెడ్డి, జోగినేని మణి, పిసిఎన్ బ్రదర్స్ పగడాల చంద్రశేఖర్, వెంకటేష్, కారుమంచి సం యుక్త, పొన్నాటి వాసుదేవరెడ్డి,గజ్జల రమ ణారెడ్డి, కల్లా చలపతి, గునిపాటి చెన్నరా యుడు, వేమన సుబ్రమణ్యంనాయుడు, యామల సిద్దేశ్వర, మద్దిన గిరినాయుడు, తిరుపతి శేఖర్, సుబ్బరామిరెడ్డి, సంగరాజు రవికుమార్ రాజు, గంగరాజు వెంకటేశ్వర రాజు, ఎసి మల్లిఖార్జునరాజు, పందేటి వసుంధర, నాగినేని బాలసుబ్రమణ్యం, పులప త్తూరు రామ సుబ్బారెడ్డి,కొప్పరపు అరవింద్, మారెళ్ళ రామకృష్ణ, దాసరి వీరేంద్ర,వరకూటి నాగరాజు, ముద్దపోలు రామసుబ్బయ్య, వెలుగు వంకాయల మహేష్, తుపాకుల సుబ్బరాయుడు, సిసిలు, యానిమేటర్లు, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.